RgedN.o 92

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిగా	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

Es 1925

అమెరికా మాజీ అధ్యక్షుడు హూవర్‌కు తీవ్ర అస్వస్థత

న్యూయార్కు, అక్టోబరు 18

అమెరికా మాజీఅధ్యక్షుడు హెర్బర్టుహూవరు (90ఏళ్లు)కు ఉదరకోశంలో రక్తస్రావంహఠాత్తుగా తీవ్రతరమైనందున ఆయన అస్వస్థ చెందారని ఒకవైద్యప్రకటన తెలుపుతున్నది. ఆ యన స్థితి క్లిష్టతరంగానే ఉంది.

సంపుటి 17 సంచిక 320 • హైదరాబాదు 19—10—1964 సోమవారం • 4 పేజీలు 7 పైసలు

రాష్ట్రంలో ఇటీవలి వరదలవల్ల రు. 30 కోట్ల నష్టం

రెవిన్యూమంత్రి శ్రీరామచంద్రారెడ్డి ప్రకటన

నేడే రాజధానిలో కలెక్టర్లసమావేశం ప్రారంభం

హైదరాబాద్, అక్టో 18

ఇటీవల వరదలకు గురియైన కృష్ణా; గుంటూరు; పశ్చిమ గోదావరి; మహబూబునగరజిల్లాల్లో సంభవించిన నష్టం 25కోట్ల నుండి 30 కోట్ల రూపాయలమేరకు ఉండగలదని ఆయా జిల్లాల కలక్టర్లు సమర్పించిన సర్వే నివేదికవల్ల తెలుస్తున్నది.

వరదలవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని ఆహార సమస్యను గురించి చర్చించేందుకు రేపు ఇక్కడ జిల్లా కలక్టర్ల సమావేశం జరుగనున్నది. రెండు రోజులపాటు కొనసాగనున్న ఈ సమావేశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తున్నారు.

రెవిన్యూమంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డికూడా ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లా కలక్టర్ల నుండి నివేదికలు అందినవని నేటి ఉదయం విలేఖరులకు తెలుపుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో పంటనష్టం సుమారు రెండు కోట్ల మేరకు ఉండగలదని శ్రీరామచంద్రారెడ్డి అన్నారు.

ఈ జిల్లాలో 117 గ్రామాలకు వరద దెబ్బతగలగా నాలుగువేల ఇళ్లు పూర్తిగా ధ్వంసమైనవనీ, 16 వేల గృహాలకు కొంతభాగంమాత్రం నష్టం సంభవించినదనీ ఈ సందర్భంలో సుమారు 20 లక్షల రూపాయల ఆస్తి నష్టం అంచనా వేయడం జరిగినదని మంత్రి వివరించారు.

ప్రభుత్వ భవనాలు దెబ్బతినడము వల్ల జరిగిన నష్టం 31వేల రూపాయల వరకు ఉండగలదని అంచనా వేయబడింది.

182వ్యవసాయ వనరులు దెబ్బతినినందున వాటి మరమ్మతులకు 11 లక్షలు రూపాయలు అవసరమవుతుననీ, ఇతర శాఖలవలు వాటి మరమ్మతులకు మరొక మూడున్నర లక్షలు కావచ్చునని అంచనా వేసినట్టు మంత్రి వివరించారు.

తమ్మిలేరు వరదలు వచ్చినపుడు ఏలూరులోని స్టేట్ బ్యాంకు భవనము పూర్తిగా మునిగిపోవడం వలన 17 లక్షల రూపాయల విలువకు కరెన్సీ నోట్లు పాడైపోయినవని రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

రోడ్లకు ఇతర కాటలకు జరిగిన నష్టం 86లక్షల మేరకు ఉండగలదని ఆయన అన్నారు.

కృష్ణాజిల్లాలో 20వేల ఇళ్ళు ధ్వంసమైనవనీ, సుమారు రెండు లక్షల ఎకరాల పంటభూమి నీట మునిగిపోయినదనీ, కొంతభాగం నష్టం వాటిల్లిన పునాస పంట భూములు 62వేల ఎకరాలు, పూర్తిగా పంట నష్టమైన పొలాలు 65వేల ఎకరాలు ఉండగలవని కలెక్టరు నివేదికవల్ల తెలియవచ్చినదని మంత్రి వివరించారు.

గుంటూరు జిల్లాలో లక్ష ఎకరాల మాగాణి, 2వేల ఎకరాల తోటలు, 47వేల ఎకరాలలో పునాస పంటలు దెబ్బతిన్నవి. వాటివల్ల 1,50,000 రూపాయల నష్టం వాటిల్లినది. 26 చెరువులకు గండ్లుపడినవి. పెద్దరకపు నీటి వనరులన్నీ దెబ్బతినగా చిన్న రకపు నీటి వనరులు 80దెబ్బతిన్నవి. పంట భూములలో మేటవేసిన ఇసుకను తొలగించడానికి 5లక్షల రూపాయలు అవసరం కావచ్చుననీ, దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుకు 9 లక్షలు పట్టవచ్చునని అంచనా వేశారు.

×—

నేడే ప్రధాని శాస్త్రి రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టో 18

జాతీయ సమైక్యతా వికాసోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబరు 18 వాడు రాత్రి 8-30 గంటలకు జాతిసుద్దేశించి భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి రేడియోలో ప్రసంగిస్తారు. ఆలిండియా రేడియో స్టేషన్‌లు అన్నీ ఈ ప్రసంగాన్ని రికార్డు చేస్తాయి.

గ్రామాధికారుల వ్యవస్థయథాతథంగా కొనసాగింపు: ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, అక్టో 18

గ్రామాధికారుల భవిష్యత్‌వ్యవస్థను రూపొందించడానికి నియమించబడిన ఉన్నతస్థాయి కమిటీ సిఫారసులలో పెక్కింటిని ప్రభుత్వం ఆమోదించినదనీ కొన్నింటిని తిరస్కరించిందనీ రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రాంచంద్రారెడ్డి నేటి ఉదయం ఇక్కడ చెప్పారు.

గ్రామాలను రిగ్రూపింగ్ చేయడానికి, గ్రామాధికారుల, గ్రామసేవకుల రిక్రూటుమెంటుకు సంబంధించిన అంశాలను ప్రభుత్వం ఆమోదించలేదని ఆయన అన్నారు. అయితే శాశ్వతిక ప్రాతిపదికపై సంబంధించి కావించిన సిఫారసును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినది.

గ్రామాధికారుల, సేవకుల ఆనువంశిక పద్ధతి కొనసాగింపునకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు ప్రభుత్వం కట్టుబడిఉందని మంత్రి అన్నారు.

ప్రస్తుతం ఉన్నట్టి సిబ్బందితోనే, ప్రస్తుతపు వ్యవస్థ యథాతథంగా కొనసాగించడానికి ప్రభుత్వం నిర్ణయించిందనీ ఏదైనా ఖాళీలు ఏర్పడితే అభ్యర్థుల వైపునుంచి దరఖాస్తులు కోరిన తర్వాత, తెలివి తేటలిన్నిట్టి యోపిక జరుగుతుంది. ఒకవేళ గ్రామాధికారుల కుమారులు అట్టి పదవులకు అర్హులైనచో, వారుకూడా ఎంపిక చేయబడుతారని మంత్రి అన్నారు ప్రస్తుతం 50 వేలమంది గ్రామాధికారులూ, అదే మొత్తం గ్రామసేవకులూ ఉన్నారని ఆయన తెలియజేశారు.

మద్రాసుకు 2 వేల టన్నుల బియ్యం సరఫరాకు రాష్ట్రం సమ్మతి

హైదరాబాదు, అక్టో 18

రెండువేల టన్నుల బంగారు తీగలు (సన్నరకం) బియ్యం మద్రాసుకు సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంగీకరించినదని రాష్ట్రాహార మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడిక్కడ అన్నారు.

మద్రాసుమంత్రి శ్రీ మనరాడియర్ నేడు శ్రీ బలరామిరెడ్డిని కలుసుకొని ఆంధ్రనుండి మద్రాసుకు బియ్యం సరఫరాల రవాణా సమస్యపై చర్చించారు.

సెప్టెంబరు-అక్టోబరులో మద్రాసుకు 82వేల టన్నుల బియ్యము రవాణా చేయడానికి లోగడ ఆంధ్రప్రభుత్వము సంకల్పించినది. మద్రాసుకు ఇంతవరకు ఐదువేలటన్నుల బియ్యం పొందినట్లు తెలుస్తున్నది.

45 లక్షల మంది పనివారలకు బోనస్ సంజీవయ్య వెల్లడి

హైదరాబాదు, అక్టోబరు 18

బోనస్ కమీషను కావించిన సిఫారసులపై ప్రభుత్వం గైకొన్న నిర్ణయాల ప్రకారం ఇప్పుడు ఎట్టి బోనసును పొందనట్టి 45 లక్షల మంది పనివారు తమ జీతాలలో కనీసం నాలుగు శాతం లేదా 40 రూపాయలు బోనసుగా పొందనున్నారని కేంద్ర కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ అన్నారు.

ఈ విధంగా కనీస రేటు చొప్పున ఇచ్చే బోనసు మొత్తం 18 కోట్ల రూపాయల మేరకు ఉంటుందని ఆయన విలేఖరులకు చెప్పారు.

ఇంతకుపూర్వంనుండియే బోనస్ పొందుతున్నట్టి పనివారు అదనపు బోనస్ పొందుతారని ఆయనఅన్నారు వీరికి సంబంధించినంతవరకు ఈ బోనస్ మొత్తం 12 కోట్ల రూపాయలనుండి దాదాపు 20 కోట్లవరకు పెరుగుతుంది

బోనస్‌కమీషన్ సిఫారసులపై ప్రభుత్వంగైకొన్న నిర్ణయాలను అమలుపర్చడానికిగాను ముసాయిదా శాసనము తయారవుతున్నదనీ, వచ్చే నెల లేబర్ స్టాండింగ్‌కమిటీ ముసాయిదా బిల్లును పరిశీలిస్తుందని శ్రీ సంజీవయ్య అన్నారు-

నవంబరులో ప్రారంభంకానున్న వచ్చే పార్లమెంటు సమావేశములో ఈబిల్లుప్రవేశపెట్టబడుతుందనిఅన్నారు

ప్రవేటురంగములోని వర్కర్లకు; డిపార్టుమెంటులద్వారా నిర్వహింపబడకుండా ప్రైవేటురంగంతో పోటీ చేస్తున్నట్టి ప్రభుత్వసంస్థల వర్కర్లకూ ఈ శాసనం వర్తిస్తుందని కేంద్ర కార్మికమంత్రి అన్నారు- ప్రభుత్వము నిర్ణయించే కనీసజీతానివల్ల ఎక్కువ బోనస్ రేటు పొందేవారికి నష్టం కల్గదని అన్నారు-

నాల్గవ ప్రణాళికలో 30మిలియన్ మందికి ఉద్యోగులు లభిస్తాయని ఆయన అన్నారు-——

నష్టాన్ని ప్రధానికి నివేదించనున్నట్టు సంజీవయ్య వెల్లడి

హైదరాబాదు, అక్టో 18

రాష్ట్రంలో వరదలవల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించి నేడిక్కడికి తిరిగి వచ్చిన కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, తాను ప్రధాన మంత్రిని కల్సుకుని, వరదల వల్ల సంభవించిన నష్టాన్ని ఆయనకు తెలియజేస్తానని చెప్పారు.

కేంద్ర నీటి పారుదలశాఖామంత్రి డాక్టరు కె.ఎల్. రావు, ఇతర కేంద్ర మంత్రులు వరదవల్ల దెబ్బతిన్న ప్రాంతాలను సర్వేచేసి, వరద నివారణ పథకాల గురించి ఆలోచిస్తున్నందుకు హర్షాన్ని తెలియజేశారాయన. వరదల నిరోధించడమే ప్రధాన సమస్యకాదనీ, పంటలను పరిరక్షించడము ముఖ్యమని అన్నారు

కోతకు సిద్ధంగా ఉండిన పంటకు, ఇతర ఆస్తికి సంభవించిన నష్టం "విపరీతమైనదని" శ్రీసంజీవయ్య అన్నారు. బాధితులకు పునరావాసం కల్పించడానికి సత్వర చర్యలను ప్రవేశపెట్టాలని ఆయన అన్నారు.

డాక్టరు కె.ఎల్. రావు నియమించిన ఉన్నతాధికార సంఘం రాష్ట్రానికి విచ్చేసినప్పుడు, జిల్లా పరిషత్తులు, ప్రజా ప్రతినిధులు వాస్తవిక స్థితిని గట్టిగా తెలియజేస్తారని ఆయన వ్యక్తపర్చారు.

ఏటేటా సంభవించే ఈ వరదల నివారణకు పశ్చిమ గోదావరి కృష్ణాజిల్లాలో సత్వరమే వరద నిరోధక చర్యలు గైకొనవల్సిన ఆవశ్యకతను ఆయన పొక్కిచెప్పారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ రాజీనామా

న్యూఢిల్లీ, అక్టో 18

మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ తమ పదవికి రాజీనామా ఇచ్చారు.

అక్టోబరు 19 నుండి అమలులోనికి వచ్చే విధముగా ఆమె రాజీనామాను అధ్యక్షుడుఆమోదించినట్టు రాష్ట్రపతి భవన్‌నుండి నేటిరాత్రి జారీచేయబడిన ప్రకటన పేర్కొన్నది.

పుల్వూరు పార్లమెంటరీ నియోజక వర్గం నుండి లోకసభకు జరుగనున్న ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా నియమించడానికయి పార్లమెంటరీ బోర్డు నిర్ణయం గైకొన్నందున ఈ రాజీనామా ఇవ్వవలసి వచ్చినది. శ్రీ నెహ్రూ అస్తమయం కారణముగా ఈ ఉపఎన్నిక నవంబరులో జరుగనున్నది.

.....

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్సు: 174 పరుగులు. భారతదేశము మొదటి ఇన్నింగ్సు:

సర్దేశాయ్ సి వీవర్సు బి బూత్	42
జయసింహ సి బూత్ బి సింప్సన్	57
దురానీ సి సింప్సన్ బి వీవర్సు	12
మంజేకరు ఎల్ బి డబ్ల్యు బి వీవర్సు	9
హనుమంతసింగ్ సి బర్జు బి వీవర్సు	5
పటౌడీనవాబు బ్యాటింగ్	1
నడ్‌కర్ణి బ్యాటింగ్	0
ఎక్స్ట్రాలు	4
మొత్తం ఐదువికెట్లకు	130

వికెట్ల పతనము: 1-60,2-97, 3-119, 4-127, 5-129.

బౌలింగు:

మెకంజీ	5-0-10-0
బ్రాన్సోలీ	4-3-3-0
వీవర్సు	35.2-18-47-2
నెల్లర్సు	5-1-17-0
బూత్	10-5-20-1
కౌపరు	6 0-14-0
సింప్సన్	12-6-15-1

కుంభవృష్టి వల్ల 6 గురి మృతి

త్రివేంద్రం, అక్టోబరు 18

గత రాత్రినుండి ఎడతెగకుండా సంభవించిన కుంభవృష్టి ఫలితంగా ఇక్కడ ఆరుగురు మరణించారు. దాదాపు 6వేల పూరి గుడిసెలుధ్వంసమైనవి. ఐదువేలమందికి పైగా నిర్వాసితులయినారు.

వరదల్లోనుండి రక్షించబడిన మరో ముగ్గురు వ్యక్తులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

చనిపోయిన వారిలో ఇద్దరు స్త్రీలు ఒక ఇల్లు కూలి మరణించారు మిగతా నలుగురు వరిపైరులో మునిగిపోయారు. దాదాపు 7లక్షల రూపాయల ఆస్తికి నష్టమైనదని అధికార ప్రతినిధి అంచనా.

దాదాపు ఐదువేలమంది నిరాశ్రయులయినారు. ఐదువేల పూరిగుడిసెలు పైగా ధ్వంసమైనవి. నగరములోని పెక్కు దిగువప్రాంతాలు 3 నుండి 5 అడుగుల లోతు నీళ్ళలో నిండి ఉన్నాయి. గతరాత్రి 10-30 నుండి నేటిఉదయం 8-30 వరకు దాదాపు 16 అంగుళాల వర్షం ఈ నగరములో పడినది. గత 56 ఏళ్లుగా ఇంతటి భారీవర్షం రాలేదని పేర్కొనబడుతున్నది.

జిల్లా కలెక్టరు, ఇతర అధికారులు తోడురాగా కేరళగవర్నరు శ్రీ వి.వి. గిరి నేటిఉదయం వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్ని చూశారు. సహాయక సర్వాట్లకయి ఉత్తర్వులు జారీ చేశారు.

నిర్వాసితులయినవారిలో దాదాపు 1500 మంది ఒకపాఠశాల భవనములో తలదాచుకుంటున్నారు. వారికి ఆహారము సరఫరా చేయడానికి ఏర్పాట్లు జరుగుచున్నవి. ఇళ్ళు కూలిపోయినట్టి లేదా ప్రమాదస్థితిలో ఉన్నట్టి కొన్ని కుటుంబాలవారు తమ స్నేహితులవద్ద లేదా బంధువుల వల్ల ఆశ్రయంపొందుతున్నారు. వారిసంఖ్య తెలియరావడము లేదు.

రాష్ట్ర టేబిల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్

హైదరాబాద్, అక్టో 18

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రటేబిల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఇక్కడ వై.యం.సి.ఎ.లో అక్టోబరు 27 వ తేదీన ప్రారంభమవగలవని రాష్ట్ర టేబిల్ టెన్నిసుఅసోసియేషను సహాయ గౌరవకార్యదర్శి శ్రీ కుష్టీద్ నేడు వెల్లడించారు.

అక్టోబరు 26వ తేదీ ఎంట్రీలకు ఆఖరు తేదీ ఆదివారము సాయంత్రమే పోటీలు "డ్రా" జరుపబడగలదు.

రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీలకు పూర్వము రాష్ట్ర అసోసియేషన్ వై.యమ్.సి.ఎ.లోనే అక్టోబరు 24వ తేదీనుండి ఐదు రోజులపాటు అంతర్ కళాశాల టేబిల్ టెన్నిసు పోటీలు నిర్వహించగలదు. రేపే ఎంట్రీలకు ఆఖరు తేదీ "డ్రా" కూడా రేపేజరుపబడగలదు.

ఒలంపిక్ ఆటల పోటీలు:

భారత హాకీజట్టుకు మరో విజయం

110 మీటర్ల హర్డుల్స్ ఫైనల్సులో గురుబచన్

టోకియో, అక్టో 18

నేడిక్కడ జరిగిన ఒలంపిక్ హాకీ టోర్నమెంటు "బి" బృందము మ్యాచ్‌లో భారతదేశము కెనడాను 8-0స్కోరుతో ఓడించినది. "బి" బృందములో భారతదేశము అగ్రస్థానములో నుండడమేకాక, టోర్నమెంటు సెమిఫయినల్సు స్థాయిని చేరుకొన్నది.

వర్షము పడుచున్నప్పటికీ, భారత జట్టు తన సున్నిత క్రీడానైపుణ్యాన్ని ప్రదర్శించి, మొదటినుండి పైచేయిగానే మ్యాచ్‌లో విజయము సాధించినది. సెంటరు ఫార్వర్డు హర్‌బజన్‌సింగు ఇంకొంత నైపుణ్యముతో ఆడ్డయుండిన ఇంకా ఎక్కువగోల్సు అయివుండెడివి. ఇన్‌సైడ్ రైట్ పీటరు చాల ప్రతిభావంతమైన ఆట ఆడాడు.

"బి" బృందము పక్షాలలో నేడు జరిగిన ఇతర పోటీలలో హాలెండు మలేషియాను 2-0స్కోరుతోను, స్పెయిను హాంగ్‌కాంగును 4-0స్కోరుతోను ఓడించాయి జర్మనీ-బెల్జియము జట్లమధ్య ఆట "డ్రా" అయింది.

రేపు భారత, హాలెండు జట్లమధ్య జరగగల మ్యాచ్ చాల ముఖ్యమైనది ఇదే ఈబృంద పద్ధతి పోటీలలో కడపటిది.

పాకిస్తాన్, ఆస్ట్రేలియాల మధ్య కూడ రేపు ముఖ్యమయిన పోటీ జరుగనున్నది. ఈపోటీ ఫలితాలెలా ఉన్నవూ, ఇప్పుడున్న పాయింట్ల లెక్కప్రకారము ఈరెండు దేశాలు టోర్నమెంటు సెమిఫయినల్సులో ఆడగలవు.

110 మీటర్ల హర్డుల్స్

నేడిక్కడ భారత ఎథ్‌లటిక్స్ జట్టు నాయకుడు గురుబచన్‌సింగు 110 మీటర్ల హర్డుల్స్‌లో ఫయినల్సుకు చేరుకొన్నారు. ఈసారి మరేభారతీయ క్రీడాకారుడు ఇంతటి ఉన్నత స్థాయికి చేరుకోలేదు.

గురుబచన్‌సింగు మొదటి సెమిఫయినల్సులో 14.0సెకండ్లలో 110 మీటర్ల హర్డుల్సు సాధించి ద్వితీయ స్థానాన్ని సంపాదించాడు రష్యాకు చెందిన మిఖైలోవ్ 13.9 సెకండ్ల కాలములో ప్రథమస్థానాన్ని సాధించాడు.

గురుబచన్‌సింగు ఇది వరకెన్నడూ ఇంత తక్కువ కాలములో ఈ దూరాన్ని సాధించలేదు. ఈపోటీలో ఇదివరకు అతని ఉత్తమ ప్రయత్నము 14.1 సెకండ్ల కాలము.

గురుబచన్ ప్రతిభవలన పాయింట్ల అనధికార అంచనాలో భారతదేశము తొలిసారిగా ఒక పాయింటు సంపాదించినది. భారతదేశము ఈఅంచనా పట్టికలో 27వ స్థానములో నున్నది.

కుస్తీ పోటీలు

గ్రీకు-రోమన్ పద్ధతి కుస్తీ పోటీలలో విష్ణుబరుసింగు తన మూడవ రౌండుపోటీలో టర్కీ మల్లయోధుడు బస్తర్‌గిల్‌చే ఓడింపబడటముతో భారత వస్తాదులందరూ ఈ కుస్తీ రంగమునుండి నిష్క్రమించారు.

సైక్లింగ్, రైలింగు, షూటింగు పోటీలలో కూడ భారత క్రీడాకారులు ఓడిపోయినారు.

క్రీడ వ్యతిరేకించడంతో మెజిస్ట్రేటు దానిని కొట్టివేశారు. సురేంద్ర కైరాన్ ఈ నెల 24వ తేదీ వరకు జ్యుడిషియల్ కస్టడీకిఅప్పగించబడినారు.

బ్రిటన్-భారత సంబంధాలు మరింత పటిష్టం కాగలవని ప్రధానిశాస్త్రి ప్రగాఢవిశ్వాసం

-హర్డాల్ విల్సన్‌కు అభినందనలు

న్యూఢిల్లీ, అక్టో 18

బ్రిటన్ ప్రధాన మంత్రిగా శ్రీ హరాల్డువిల్సన్ నియమింపబడిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన్ని అభినందిస్తూ ప్రధానమంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి ఒక సందేశాన్ని పంపారు. ఆసందేశంలో శాస్త్రి ఇలా పేర్కొన్నారు.

"మంత్రివర్గంలోని సహచరులూ, మరియు నాతరపునా మీరు ప్రధాన మంత్రిగా నియమింపబడినందుకు అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ప్రపంచ పరిస్థితి నేడు సంక్లిష్టంగా ఉంది. బ్రిటన్‌లో ప్రభుత్వాధినేతగా మీవంటి ఉన్నత స్థాయి నాయకులు ఉండడం చాలా అదృష్టం. మీరూ మీసహచరులూ స్వీకరించిన మహత్తరమైనబాధ్యతలను నిర్వహించడంలో విజయులు కావాలనినడిగా మేము ఆశిస్తున్నాం.

మనదేశాల మధ్యగల సంబంధాలు సనాతనమైనవి, దృఢతరమైనవీనూ. బ్రిటన్‌తో మాకుగల సన్నిహిత, మైత్రీ సంబంధాలూ, పెక్కు రంగాల్లో ఉభయదేశాల మధ్యగల సహకారాన్ని మేము సదా గౌరవిస్తూ వస్తూన్నాము. ఈ సంబంధాలు మరింత పటిష్టంకాగలవని నేను గట్టిగా నమ్ముతున్నాను."

.....—

మెజిస్ట్రేటు ముందు సురేంద్రకైరాన్ లొంగుబాటు

అంబాలా, అక్టో 18

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్‌కైరాన్ కుమారుడు శ్రీ సురేంద్రసింగ్ అంబాలా చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేటు ముందు తమకుతాము లొంగిపోయారు.

శ్రీ సురేంద్రకైరాన్ లొన్ని క్రిమినల్ కేసులలో సంబంధం వున్నదోషిగా ఈనెల 12వ తేదీన మెజిస్ట్రేటు ప్రకటించారు. జంకషీట్ల దుర్వినియోగం మొదలగు అనేక కేసుల విచారణలో అతని హాజరును మెజిస్ట్రేటు కోరారు.

ఇతడు లొంగిపోయిన తరువాత బాఖలు చేసుకొనబడిన జామీను దరఖాస్తును ప్రాసిక్యూషన్ సబ్‌మిషన్లో కాదనగా మెజిస్ట్రేటు ఇతనిని జుడిషియల్ కస్టడీకి పంపారు.

ముల్కీసౌకర్యాలు మరో 5ఏళ్లు

హైదరాబాదు, అక్టో 18

తెలంగాణాప్రాంతంలో నాన్‌గజిటెడ్ మరియు టెక్నికలు కానట్టి పదవులకు నేరుగా నియమింపబడడానికిగాను తెలంగాణా నిబ్బందికి వయః పరిమితి ఐదేళ్ళపాటు పొడిగించడినదని ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది. 1969 మార్చి 31 బరకూ అమలులోఉండే ఈ సౌకర్యమూ ఎలిజిబిలిటీ సర్టిఫికేటు (అర్హతాపత్రం) సమర్పించే అభ్యర్థులకే లభ్యమవుతుంది.

అమెరికా అమలు జరుపుతున్న మహత్తర పథకం "శాంతికి ఆహారం"

—రిచర్డ్‌డబ్ల్యు.రాయిటర్

అమెరికన్ శాంతికి—ఆహార—కార్యక్రమాన్ని సెనెటరు హ్యూబర్ట్‌హంఫ్రీ "ఇరవైయవశతాబ్దపువర ప్రసాదం" అని వర్ణించారు. అమెరికాలో పుష్కళంగా పండుతున్న ఆహార ధాన్యాల్ని పాఠశాలలు, పుస్తకాలు, వైద్యాలయాలు, వంతెనలు, రోడ్లు మొదలైన రూపాలలోకి మార్చే కార్యక్రమం ఇది.

ఇవన్నీ ప్రపంచంలోని వర్ధమాన దేశాలఅభివృద్ధికి, ప్రత్యేకాభివృద్ధికి ప్రాణతుల్యమైన సరాలు. అభివృద్ధికోసంఆహారధాన్యాలను నిజేవంగా ఉపయోగిస్తున్న ఈ ఉపజ్ఞాపూర్వక కార్యక్రమాన్ని ఇలా అన్నారు: "బడుగుదేశాలలోనూ, వర్ధమానదేశాలలోనూ ప్రజలకు ఆహారం లభించేలాచేయడానికి ధాన్యాలను పంపే పథకం అత్యంత దూరదృష్టితో రూపొందించిన సాధనాలలో ఒకటి".

శాంతికి ఆహార కార్యక్రమాన్ని 1954లో అమెరికా కాంగ్రెసు చేసిన పబ్లిక్ లా 480 అనేచట్టాన్ని అనుసరించి వ్యవసాయశాఖవారు, అంతర్జాతీయాభివృద్ధిసంస్థవారు కలిసి నిర్వహిస్తున్నారు. ఆనాడు మొదలు ఇంతవరకు 1140 కోట్లడాలర్ల విలువగల ధాన్యాదులు అమెరికానుంచిశాంతికార్యక్రమాన్ని అనుసరించి విదేశాలకు ఎగుమతిచేయబడ్డాయి. సగటున రోజుకో కటికి అయిదునౌకలు అమెరికన్ రేవులనుంచి బయిలు దేరుతున్నాయి. ఇవి ఒక్కొక్కటి 10,000 టన్నుల ధాన్యాల్ని ప్రపంచంలో ఆకలితో బాధపడుతున్న ప్రజలున్న దేశాలకు కొనిపోతున్నాయి. ఈ కార్యక్రమంవల్ల కాకపోతే మరొకవిధంగాఆహార పదార్థాల్ని సంపాదించుకోలేని లక్షలాది ప్రజలకు ఇవి అందుతున్నాయి. మనపొలాల్లో రైతులు పుష్కలంగావండిస్తున్న ధాన్యాలు ఈ విధంగా అన్నార్తులకు పంపిణీ చేయబడుతున్నాయి.

శాంతిస్థాపనకు మనకున్న మహాయుధాలలో పుష్కలంగా పండుతున్నఆహార పదార్థాలు ఒకటి. కీర్తిశేషుడు ప్రెసిడెంట్ కెన్నెడి చెప్పినట్లు శాంతికి ఆహార కార్యక్రమాన్ని "అమెరికాలో ఉన్న సుఖిజానికి, విదేశాలలో ఉన్న లేమికి మధ్య వ్యత్యాసం తగ్గించడానికి ప్రారంభిచాము.

విషమమైన ఈ వ్యత్యాసాన్ని తగ్గించునాన్నము. ప్రపంచంలో 920 లక్షల మందికి పైగా ఈ ఆహార ధాన్యాలు అందుతున్నాయి. 95 దేశాలలో 880 లక్షల మంది బడిపిల్లలు వాటివల్ల బలవర్ధక ఆహారం పొంది ఆరోగ్యవంతులవుతున్నారు. అబడిపిల్లల మధ్యాహ్న భోజనాల కార్యక్రమంలోనంఇవి వినియోగమవుతున్నాయి. ఒక్కలాటిన్ అమెరికాలోనే అమెరికన్ విరాళంగా పంపబడుతున్న ఆహారం ప్రతిసలగురు బడిపిల్లలలో ఒకనికి లభిస్తున్నది. వచ్చే సంవత్సరంలోగా వారిలో ప్రతిముగ్గురిలోను ఒకనికి మధ్యాహ్నభోజనం సప్లయి అయేలాగా వాటిని పంపాలని మనం ఆశిస్తున్నాము.

మధ్యాహ్న భోజనకార్యక్రమాల వలన బడిపిల్లలు జీవించగలడమేగాదు వారికిపాఠశాలలకు వెళ్లాలనే ఆసక్తి కూడా కలుగుతుంది. వారిజీవితాలను నిలబెట్టడానికి ఈధాన్యాలు ఉపయోగించడమే ఒకమహత్యం. వారినిపాఠశాలలకు ఆకర్షించటంఇంకాగొప్పపని. ఆకలి మంటలకు గురికాని పిల్లవాడు బాగాచదువుకుంటాడు. వానికి చదువు బాగాఅబ్బుతుంది.

ఆహారపదార్థాలను విదేశాలకు పంపే కార్యక్రమంలో అమెరికన్ ప్రభుత్వంతో సహకరిస్తున్న కొన్ని సంస్థలివి: కేర్ సంస్థ (కోఆపరేటివ్ ఫర్ అమెరికన్ రిలీఫ్ ఎవ్రివేర్); చర్చు వరల్డుసర్వీస్; కాథలిక్ రిలీఫ్ సర్వీసెస్; లూథరిన్ వరల్డు రిలీఫ్; అమెరికన్ బ్యూయిష్ జాయింటుడిస్ట్రిబ్యూషన్ కమిటీ;అమెరికన్ ఆహారపదార్థాలను స్వీకరిస్తున్న దేశాల ప్రభుత్వాలు కూడా సహకరిస్తున్నది. ప్రస్తుతంలో ఆటువంటి 19సంస్థలుఅమెరికా పంపిన ఆహార పదార్థాలను 238 కార్యక్రమాల పరంగా పంపిణీ చేస్తున్నాయి.

1962 లో 3250 లక్షల డాలర్ల విలువచేసే 360 కోట్ల పౌనుల ఆహార పదార్థాల్ని అవి పంపిణీచేశాయి.

ప్రకృతి సిద్ధమైన ఉపద్రవాలు వచ్చిన దేశాలలో వేలకొలది ప్రజలు జీవించడమో మరణించడమో అమెరికన్ ఆహారధాన్యాలమీద ఆధారపడి వుంది. ఉపద్రవాలు సంభవించిన ప్రాంతాలకు కొల్లలుగా ఆహారపదార్థాల్ని పంపడానికి తనకున్నశక్తిసామర్థ్యాల్ని అభిమానాన్ని అమెరికా క్రియారూపంలో చూపింది. సామాన్యంగా ఉపద్రవంవల్ల కంటె దాని అనంతరం ఆకలిదప్పులవల్ల ఎక్కువ మంది మరణిస్తుంటారు. ఇక అలాగ జరగబోదని చరిత్రలో మొట్టమొదటిసారిగా అమెరికా నిరూపించింది.

1963 మే నెలలో టూర్పు పాకిస్తానులో గాలి తుపానులవలన వరదల వలన లక్షలాది జనులు నిలువనీడలేని వారైనప్పుడు అమెరికన్ ఆహారపదార్థాలు వెంటనేపంపబడ్డాయి. 1963లో ఇరాన్‌లో కనీవినీ ఎరుగని భూకంపం వచ్చినప్పుడు లక్ష మందికి మూడు నెలలు సరిపడే ఆహార పదార్థాల్ని అమెరికా 72 గంటలలో పంపగలిగింది.

నిజానికి శాంతికి ఆహార కార్యక్రమం ప్రధానలక్ష్యాలలో ఒకటి ఆకలి బాధఉన్నవారికి భోజనం పెట్టడం. కాని అదొక్కటే లక్ష్యంకాదు. అంతేకాదు, ఏ సంవత్సరంలోనైనా సరే అమెరికా నుంచి ఎన్ని ఆహార పదార్థాలు ఆ విదేశాలకు ఎగుమతిఅయ్యాయనేది కూడా శాంతికి ఆహారకార్యక్రమవిజయానికి కొలబద్దకాదు

మన అత్యంత ప్రధాన లక్ష్యమేమిటంటే, వర్ధమానదేశాలలోని ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధులు పొందడానికి స్వయం సహాయంచేసుకోగలిగేట్టుగా వనే ఆహార ధాన్యాలను సద్వినియోగంమయడం.

శాంతికి ఆహార కార్యక్రమము పరంగా వర్ధమాన దేశాలకు అమ్మే అమెరికన్ ధాన్యాలకు ఆ దేశాల కరెన్సీలలో ధరలు ఇస్తారు. ఆ ధనాన్ని తిరిగి ఆ దేశాలకే అప్పులిస్తున్నాము. దానిని అవి ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన పెట్టుబడిగా ఉపయోగించుకొంటున్నాయి. ఉదాహరణకు 1963లో విదేశాలకు ఈ కార్యక్రమాన్ని అనుసరించి 170 కోట్ల డాలర్ల విలువైన ధాన్యాదులు పంపించాము.

ఆ ధనంలో నూటికి 76 వంతులను ఆయాదేశాలకరెన్సీలకుఅమ్మివేశాము. అలాగ అమ్మగా వచ్చినధనంలో 74 కోట్ల 60 లక్షల డాలర్లవిలువైన కరెన్సీలను ఆయా దేశాల ప్రభుత్వాలకే ఆర్థికాభివృద్ధి నిమిత్తం తిరిగి అప్పులిచ్చాము. ఈ విధంగా 1954 నుంచి మొత్తం 430 కోట్ల డాలర్ల విలువగల స్థానిక కరెన్సీనిఅప్పుగాఇచ్చాము దానిలో 180 కోట్ల డాలర్ల విలువగల ధనాన్ని గ్రాంట్లుగా ఇచ్చాము.

వర్ధమానదేశాలలో అమెరికన్ స్థావరాలకు, కార్యక్రమాలకు, సైనికులనివాసాలకు, అమెరికన్ భవనాలకు, వాణిజ్య ప్రదర్శనాలకు, విద్యావిషయక కార్యక్రమాలకు, అమెరికన్ పుస్తకాల అనువాదాలకు, అమెరికన్ పాఠశాలలకు ఈ స్థానిక కరెన్సీలనే వినియోగించాము గాని డాలర్లను కాదు. 1963 ఆర్థికసంవత్సరములో విదేశాలలోని అమెరికన్ ఖర్చులకు 21 కోటి 10 లక్షల డాలర్ల విలువగల స్థానికధనం ఖర్చు చేయబడింది అంటే అమెరికన్ ఆహారపదార్థాలవల్ల ఆ ఖర్చులు తగ్గించాయి.

విదేశాలలో అమెరికా పెట్టుబడి ధనానికికూడా అమెరికా మిగులు ధాన్యాలు ఉపయోగపడుతున్నాయి. పబ్లిక్ లా 480 లో ఉన్న "కూలీ అప్పులు" భాగం అనుసరించి, ఆయా దేశాలు అమెరికా ధాన్యాలకి చేసే స్థానిక ధనాలలో నూటికి 25 వంతులను అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థద్వారా ఇచ్చే అప్పులకు వినియోగించవచ్చును ఆ ధనాన్ని అమెరికన్ వ్యాపారసంస్థల ద్వారానో, వాటి బ్రాంచిలద్వారానో ఇతరదేశాలలో వ్యాపారాభివృద్ధికి ఇస్తున్నాము. క్రిందటసంవత్సరం జూన్ నెలాఖరుకు 232 అమెరికన్ సంస్థలద్వారా 1490 లక్షల డాలర్లకుపైగా విలువైనధనం ఆ విధంగా ఇవ్వబడింది.

22 దేశాలలో అమెరికన్ ధాన్యాలు 700,000 కార్మికులకు జీతాలలో కొంతభాగంగా ఇవ్వబడుతున్నాయి; ఇలాగ ఇవ్వడంవలన గ్రామాలస్వయం సహాయ కార్యక్రమాలకు ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు ప్రోత్సాహం కలుగుతున్నది. ఆర్థిక సాంఘికాభివృద్ధి కార్యక్రమాలకు ప్రోత్సాహకరంగా ఉండడం ఈ శాంతికి ఆహార కార్యక్రమంలోని గొప్పలక్షణాలలో ఒకటి.

ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు' పాఠశాలల నిర్మాణం, శిశుపోషణ కేంద్రాలు, రోడ్లు, వంతెనలు, నీటి పారుదల ప్రాజెక్టులు మొదలైనవాటి నిర్మాణానికిఅమెరికాఆహారధాన్యాలు చాలా హెచ్చుగా ఉపయోగపడుతున్నాయి. ఈప్రాజెక్టులన్నింటికీ ప్రోత్సాహకారణం ఒకటే. శాంతికి ఆహార కార్యక్రమం ద్వారా అమెరికానుంచి ఆహారం.

ప్రపంచమంతటా నూతన, వర్ధమానదేశాలలో శాంతికి ఆహార కార్యక్రమం సహాయముతో లక్షల కొలది జనులు వృద్ధిలోకి వస్తున్నారు. తమకు తమ సంతతులకు కూడా ఉత్తమ జీవితావకాశాలను సృష్టించుకొంటున్నారు.

అందుచేత "20వ శతాబ్దపు వర ప్రసాదం" అనేది ఇదే. ఆహార పదార్థాలను పాత్యపుస్తకాలుగా, పాఠశాలలుగా, వైద్యాలయాలుగా రోడ్లుగా కార్మికులకు శక్తిగామార్చే ఈ కార్యక్రమాన్ని సాగిస్తుంటాం.

పర్వతారోహణలో సైనికులకు శిక్షణ

పర్వతారోహణలో శిక్షణపొందిన మన జవాన్లు మన ఉత్తరహిమాలయాల సరిహద్దులోని మంచుశిఖరాలను సైతం సునాయాసంగా అధిరోహించగలుగుతున్నారు. కొండమేక ఎత్తయిన కొండమీద ఎంత నిబ్బరంగానిలబడగలరో మన జవాన్‌లుకూడా అంతయిదిగా పర్వతాలమీద విహరిస్తున్నారు.

అత్యున్నత ప్రదేశాలు, గడగడలాడించేచలి, పెనుగాలులు, విడవకుండా కురిసేవర్షం, మంచు, మన జవాన్‌లను భయపెట్టలేవు, అట్టి పరిస్థితులలో వారు తమ విద్యుక్తధర్మాన్ని నిర్వహిస్తున్నారంటే, వారి శరీరదారుఢ్యం స్థిరసంకల్పాలే కారణాలు ఆఫీసర్లు, జవాన్‌లు నిరంతర శిక్షణ ఫలితంగానూ, కొత్త పరిస్థితులనుఅలవాటు చేసుకోవడంవల్లనూ, అక్కడ పని చేయగలుగుతున్నారు.

ఉన్నతోద్యోగులకూ, జవాన్లకూ శిక్షణ యిచ్చేందుకు అనేకశాఖల కోర్సులున్నాయి. తన వెంటవుండే ఆయుధాలు, మందుగుండు సామగ్రి, పడక, మూడురోజులకు సరిపడే ఆహారపదార్థాలు, ప్రత్యేక పరికరాలతో 15,000 అడుగుల ఎత్తుగల ప్రదేశంలో పదిపదిగా సాగిపోవడానికి మన జవాన్లకు శిక్షణ యిస్తున్నారు. అతడు మంచు దిబ్బలను సునాయాసముగా దాటగలడు.

తన సహచరుడు ఏదైనా ప్రమాదానికి లోనైనప్పుడు, సహాయపడి అవసరమైతే ప్రథమచికిత్స చేయడానికి కూడా అవసరమైన శిక్షణ వారికి యిస్తున్నారు. గడ్డు వాతావరణ పరిస్థితులలో తన ప్రాణాలు కాపాడుకొనడమేగాక, తన విద్యుక్తధర్మాన్ని సక్రమంగా నిర్వహించగలుగుతున్నాడు.

... .

శ్రీ జయప్రకాశ్ కలకత్తా రాక

కలకత్తా, అక్టో 18

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ కోహిమానుండి నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు.

ఈనెల మొదటి భాగంనుండి అజ్ఞాత నాగ నాయకులు భారత ప్రభుత్వ అధికారుల మధ్య జరుగుతున్న సంప్రదింపులలో శ్రీ జయప్రకాశ్ నారాయణ శాంతిసంఘ సభ్యుడు కోహిమాలో ఉన్నారు.

సింకియాంగ్‌లోని ఎడారిలో చైనా అణు బాంబును ప్రేల్చింది

హాంగ్ కాంగ్, అక్టో 18

చైనా తన విశాలమయిన పశ్చిమ రాష్ట్రమగు సింకియాంగులోని ఎడారిలో తొలి అణుబాంబును ప్రేల్చినదని తెలుస్తున్నది.

ఈరాష్ట్రములోని ఉరుమిచి లోగల అణుపరిశోధనా కేంద్రి సమీపంలోనే ఈ ప్రయోగం జరిగిఉంటుందని అభిజ్ఞవర్గాలు సూచిస్తున్నాయి- ఈ అణు పరిశోధనా కేంద్రం చైనాలోకెల్లా పెద్దది. దీనిలో రష్యన్‌లు నిర్మించిన రెండు అణు రియాక్టర్లు ఉన్నాయి. చైనాలో అణుప్రేలుడు పదార్థాలు తయారుచేసే పెద్దకేంద్రం ఇదేను.

మాట్లాడడంలో, వినడంలో లోపాల సవరణ సంస్థలు

చెకొస్లావేకియాలో జరుగుతున్న కృషి

ప్రాగ్, అక్టో 18

పిల్లలు మాటాడడములోనూ, వినడములోనూ లోపాలను సరిదిద్దే పెద్ద సంస్థలు చెకొస్లావాకియాలో చాలా వున్నాయి, వాటిలో 2000 మంది నిపుణులు పనిచేస్తున్నారు. పిల్లలందరినీ పరీక్షించి యిలాంటి లోపాలున్న వారికి వాటిని సరిదిద్దడానికి కృషి జరుగుతూంది. వారికి ప్రత్యేకమయిన వైద్యచికిత్స, విద్యాబోధన జరుగుతుంది. ఆచార్య జె. సోవక్, యీ విధమైన సంస్థల నిర్వహణకు అధిపత్యం వహిస్తున్నారు. అంతర్జాతీయ లోగోపెడిక్సు, ఫోనియాట్రి సంస్థ ఉపాధ్యక్షుడయిన ఆచార్య మిలోస్లావ్ సీమన్ దర్శకత్వాన పిల్లల లోపాలను సరిదిద్దే చికిత్స యివ్వబడుతూంది.

చెకొస్లావాకియాలో ఒలోమౌక్ నగరంవద్దగల బాలల సంస్థ, పిల్లలు వినడంలోని లోపాలను సరిదిద్దే పనిలో ఆరితేరింది. మూగవారూ, చెవిటివారూ అయిన పిల్లలు యీ వైద్యచికిత్సా-విద్యా సంస్థలోచేరి పదేళ్ళపాటు శిక్షణ, చికిత్స పొందేక మాట్లాడగలగడమే కాకుండా మామూలు పాఠశాలలో నేర్చుకునే విద్య అంతా నేర్చుకుంటారు.

ఈ విద్యా సంస్థల్లో క్లాసుగదులు మామూలు పాఠశాలలోవలెనే వుంటాయి. ఉపాధ్యాయుడువారికి పరిగ్గా మాటాడడం నేర్పుతాడు. ఉపాధ్యాయుని నాలుక, పెదవులు ఎలా కదులుతున్నాయో ఒక ప్రత్యేకమైన అద్దములోచూసి వాటిని అనుకరించడానికి ప్రయత్నిస్తారు.

పిల్లలు వివిధ సంగీత వాద్యాల నాదాలను గుర్తుపట్టి, నాదం ఎక్కడి నుంచి వస్తున్నదో గ్రహిస్తారు. వారు మూడేసి మాసాలలో నూరుమాటలు పలకడం, వ్రాయడం నేర్చుకుంటారు.

వనపర్తి పాఠశాల వ్యవహారాలు:

అసత్య వార్తలు స్థానిక ప్రముఖునిచే ఖండన

వనపర్తి, అక్టో 18

వనపర్తి బహుజన్నార్థ సాధకోన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యుడు శ్రీ ముత్యాలరెడ్డి రాజీనామాకుగల కారణాలపై ఈనెల 13వ తేదిన గోల్కొండపత్రికలో ప్రకటితమైనవార్త, పక్షపాత ధోరణితో పంపబడినదని కొందరు వ్యక్తులు పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై ద్వేషముతో ఆరోపణలు కల్పించారని స్థానిక ప్రముఖుడు ఒకరు మా విలేఖరికి తెలియచేశారు.

"రాజకీయాలకు రౌడీలకు పాఠశాల నిలయమైన"దనే ఆరోపణను తీవ్రంగా ఖండిస్తూ ప్రశాంతముగా పాఠశాల నిర్వహణను కొనసాగనివ్వకుండా ప్రధానోపాధ్యాయుడు తన అధికార బాధ్యతను నిర్వహించడంలో అవరోధాలు కలుగజేస్తూ పలుకుబడిగల కొందరు వ్యక్తులు తమ స్వంత ప్రయోజనాలకు ప్రధానోపాధ్యాయులు ఉపయోగపడనందున అసత్య ఆరోపణలతో ప్రధానోపాధ్యాయునిని నిందించడం జరిగినదని ఈ విలేఖరి తెలియజేశారు.

35లక్షల రూపాయలు సంపాదించి కూడా పన్ను ఎగవేత

బెంగుళూరు, అక్టో 18

35లక్షల రూపాయలు దగ్గరఉన్న ఒకవ్యక్తి ఏమాత్రం పన్ను చెల్లించని సంఘటన ఒకటి ఇటీవల లోంబాయిలో అదాయపుపన్ను శాఖ ఉద్యోగులు జరిపిన దాడులలో బయట పడినదని ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నిన్న ఇక్కడ తెలియజేశారు. అయితే ఆవ్యక్తి పేరుమాత్రం మంత్రి బైటపెట్టలేదు.

—×—

ప్రధాని జాతీయ సహాయశాఖ

న్యూఢిల్లీ, అక్టో 18

ప్రధాని జాతీయసహాయశాఖకి తె. ఆర్.డి. శాఖా రక్షరూపాయల విరాళాన్ని ఇచ్చారు. వరదబాధితులకై సహాయపడటానికిఈవిరాళమివ్వబడింది

రక్షణ పరికరాల ఉత్పత్తిలో భారతదేశ పురోగమనం

స్వయం సమృద్ధతా సాధన కృషిలో భాగం

అవడీ కర్మాగారంలో టాంకుల నిర్మాణం

రక్షణ పరికరాల పరిశ్రమలో స్వయం సమృద్ధతనూ, ఆత్మ ప్రత్యయాన్నీ సాధించడమే ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో ప్రధానాంశమన్నది అందరికీ తెలిసిన విషయమే; అటువంటి సందర్భంలో భారీ శకటాలను తయారుచేసే కర్మాగారాన్ని యేర్పాటు చేయడం దేశంలో రక్షణ పరికరాల ఉత్పత్తిని అధికం చేసే కృషిలో భాగమేనని చెప్పక తప్పదు. ఇందుకోసం 1961 డిశంబరు నుంచి శీఘ్రంగా కృషిజరుగుతున్నది అవడీలో ఒక కర్మాగార నిర్మాణానికి అప్పుడే, అంటే 1961 డిశంబరులోనే శంకుస్థాపన జరిగింది. ఆ తర్వాత ఒక యేడాదికి నమ్మకద్రోహియైన చైనా మన భూభాగంపై బహిరంగంగా దురాక్రమణ జరిపింది. దాంతో ఈ కర్మాగారం నిర్మాణపు పని మరీ చురుగ్గా కొనసాగింది.

రక్షణ మంత్రిత్వశాఖ భారీ శకటాలు తయారు చేసే ఈ కర్మాగారాన్ని బిటన్‌లోని మెస్సర్స్ వికర్స్ ఆర్మ్ స్ట్రాంగ్స్ (ఇంజినీర్స్) లిమిటెడ్ కంపెనీ సహకారంతో యేర్పాటు చేశింది. ఈ కంపెనీలో భారత ప్రభుత్వం 1961 లో ఒక ఒప్పందం చేసుకుంది. ఈ కర్మాగారం యేర్పాటు చేయటానికి 16 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా. దీని నిర్మాణం పూర్తయినపుడు ఈ కర్మాగారంలో, ఆయుధ కవచం కలిగి యుద్ధనిర్వహణకు ఉపయోగపడే శకటాలే గాకుండా రవాణా శకటాలు రక్షణ సేవలకు అనువయిన భారీ ఇంజినీరింగ్ పరికరాలు మొదలైనవి తయారౌతాయి. ఈ కర్మాగారానికి పూర్తిగా అన్ని హంగులూ యేర్పాటైనపుడు, యిది స్వయం సమృద్ధతను సాధిస్తుంది. ఆయుధ కవచంగల టాంకులని ప్రధాన భాగాలన్నీ అంటే ఇంజను, యంత్రపరికరాల పెట్టెమొదలైనవన్నీ, అప్పుడు దీనిలో తయారవుతాయి. అయితే ఇదంతగాను అరంభంలో యంత్రాలలో మూటికి 60 వంతులు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరముంది. వీటిని అప్పుడే దిగుమతి చేసుకోటం గూడా జరిగింది.

మధ్యరకం టాంకులు

అరంభంలో ఈ కర్మాగారంలో మధ్యరకం టాంకులను ప్రధానముగా ఉత్పత్తి చేస్తారు. ఈమధ్యరకం టాంకు బరువు 20 నుంచి 45 టన్నుల దాకా వుంటుంది. తేలిక రకపు టాంకు బరువు 18 నుంచి 20 టన్నుల దాకానూ, భారీ టాంకుల బరువు 45 టన్నులకు మించి వుంటుందని తెలుసుకోడ, అవసరం. ఈ టాంకులను తయారు చేయటానికి కావలసిన ప్రత్యేక రకం ఉక్కు రూర్కెలాలోని ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తి చేయబడి, అక్కడ నుంచే సప్లయి చేయబడుతుంది. మధ్యరకం టాంకు ఒక్కొక్కటి సుమారు రూ10 లక్షలు ఖరీదుంటుంది. అవడీలోని ఈ కర్మాగారంలో అరంభంలో ఈ టాంకులను తయారు చేయటంలో నూటికి 80 వంతులు దేశీయ పరికరాలనే ఉపయోగిస్తారు. అయితే క్రమేపీ వీటి వినియోగం పెరిగి నూటికి 90 పాళ్ళ వరకు వెళ్ళవచ్చు. ఈ కర్మాగారం పనిచేస్తున్న పద్ధతీ, మైదాన ప్రదేశాలలోనే గాకుండా మిక్కిలి ఏటవాలుగా వున్న ప్రదేశాలలో గూడా ఉపయోగించటానికి వీలైన ప్రత్యేక రకపు పాయుధ శకటాలను ఈ కర్మాగారములో తయారు చేయనుండటం, వీటన్నిటినిబట్టి చూస్తే ప్రపంచంలో యిటువంటిసంస్థ మరొకటిలేదనే చెప్పవచ్చు. ఇంతేగాకుండా ఇంజన్‌లూ, పైపర్టూలు, మొదలైనవన్నీ ఒక్కచోటే తయారు కావడమన్నది ప్రపంచంలో మరెక్కడా లేదు. టాంకు ఉత్పత్తికి సంబంధించిన వివిధ విషయాలలో భారత శిక్షణార్థులు, సుమారు 200 మంది, ఈ కర్మాగారంలో విదేశీ నిపుణుల క్రింద తీవ్రంగా శిక్షణ పొందుతున్నారు.

పాంప్రదాయ సిద్ధమైన ఆయుధ శకటాలను పంపటానికి వీలుగాని ప్రాంతాలలో విమానాల ద్వారా రవాణా చేయటానికి వీలయ్యే తేలిక రకపు టాంకులను తయారు చేసేందుకు గూడా విదేశీ కంపెనీలతో సంప్రదింపులు జరుగుతున్నాయి.

బిటన్‌లోనే రూపొందించి అక్కడే తయారుచేసి యిక్కడకు దిగుమతిచేసిన మధ్యరకం నమూనా టాంకును ఈ దేశంలో యిప్పుడు పరీక్షిస్తున్నారు. 1965 ఆఖరికి ఈ కర్మాగారంలో మొదటి స్వదేశీ టాంకు తయారౌతుంది.

ఈ కర్మాగారానికి సంబంధించిన పరికరాల తయారీ విభాగంలో నిర్ణీత కార్యక్రమం ప్రకారం క్రిందటి ఏడాది నుంచి ఉత్పత్తి ప్రారంభమైంది ఇప్పుడు దీనిలో ఉత్పత్తి చురుగ్గా కొనసాగుతున్నది. మిగతా విభాగాలు పరిశ్రమలు, పోషక పరిశ్రమలు అభివృద్ధి చెందగలవని తలంపు. ఇంతే గాకుండా, దీని ఏర్పాటు చేయడం మూలముగా ఈ ప్రాంతంలో పారిశ్రామిక సంబంధమైన కృషిని ప్రోత్సహించినట్లవుతుంది.

ఈ కర్మాగారంలో టాంకుల ఉత్పత్తి అరంభమైనపుడు, దేశాభిమానను పటిష్టం చేసుకోవడమేగాకుండా దేశాన్ని అభివృద్ధి పరచుకోడంగూడా జరుగగలదని, ఈ విధంగా దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి రెండు లక్ష్యాలను సాధించినవారము కాగలమని చెప్పవచ్చును.

కాంగ్రెస్‌వాదుల కర్తవ్యంపై శ్రీ ధేబర్ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టో 18

ప్రజలకు ఆహారాన్ని సమకూర్చి వారి ఇతర కనీస అవసరాలు తీర్చే విషయానికి కాంగ్రెస్ కార్యకర్తలు అత్యంత ప్రాధాన్యము ఇవ్వవలయునని అఖిల భారత ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి అధ్యక్షులు శ్రీ యు. ఎన్. ధేబర్ ఉద్బోధించారు.

తమ అవస్థలలో సహాయపడడానికి, శ్రీ జవహర్‌లాల్ గతించిన తరువాత దేశంలో మరెవరూ లేరనే భావం ప్రజలలో నానాటికి పెరిగిపోతున్నదని శ్రీ ధేబర్ అన్నారు.

"శ్రీ నెహ్రూ తరువాత కాంగ్రెస్‌వాదులు ఎదుర్కొంటున్న సమస్య" అను విషయంపై, ఢిల్లీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన ఏర్పాటైన ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీ ధేబర్ ఈ విషయం పేర్కొన్నారు.

విధానిక:

పరిణామాలు

కేశవరావుకు ఏ మీసమాధానం చెప్పటానికీ తోచలేదు. ఆలోచిస్తూ పరధ్యాన్నంగా వుండిపోయాడు.

"ఏరా! సమాధానం చెప్పవు" అని అడిగాడు వరంధామయ్యగారు.

"చెప్పటానికి యేముంది! తర్వాత ఆలోచిద్దాములే! ఇప్పుడు తొందరేముంది?"

"ఇంకా ఎన్నాళ్లురా ఈ ఆలోచనలు! నీకేమి వయస్సు తక్కువఉందా! పాతికేళ్లు నిండాయిగదా! లక్షణంగా ఉద్యోగం చేసుకుంటున్నావు. ఇంకా ఆలోచించడం దేనికి? పెళ్ళాన్ని పోషించలేవనే దిగులేమీలేదుకదా!"

"అబ్బే! అదేమికాదు" నవ్వడానికి ప్రయత్నించాడు.

"మరయితే యేమిటి! ఇన్నాళ్లు వుద్యోగంలోకి వచ్చాక చేసుకుంటానన్నావు. సరేనని ఊరుకున్నాము. ఇప్పుడు వచ్చిన ప్రతి సంబంధము అక్కరలేదు పొమ్మంటున్నావు. నీ ఉద్దేశ్యం ఏమిటి? నువ్వు పెళ్ళి చేసుకోదలుచుకున్నావా, లేదా!....నీ ధోరణేమి మాకు అర్థం కాకుండా వుంది" అంది శాంతమ్మగారు పూరుకోలేక.

"అబ్బబ్బ! ఏమిటిగోల!" విసుక్కున్నాడు కేశవరావు. "ఈ ఇంట్లో నన్ను వుండమంటారా! ఎప్పైనా మన శ్శాంతికోసం పారిపోమ్మంటారా!"

"ఇప్పుడు నేనేమి అన్నానురా, అంత కోపం రావడానికి?" అంది శాంతమ్మగారు.

బి. విద్యాసాగర్

"అబ్బే, ఏమీ అనలేదు! నీగోలతో ప్రాణం తీస్తున్నావు! అంతే!" అన్నాడు కేశవరావుకోపంగా.

"నేను నీ ప్రాణంతీస్తున్నానటరా! ఎంతమాట!....ఎవరన్నా వింటే నవ్విపోతారు!".

"నువ్వూరుకోవోయ్! నేను మాట్లాడుతాను!... ఏరా వాళ్ళకు యేమి సమాధానము చెప్పమంటావు!" అన్నాడు వరంధామయ్యగారు కలుగచేసుకుని.

"పిల్ల నచ్చలేదని చెప్పండి!".

"ఏమిటిరా! పిల్ల నచ్చకపోవడమేమిటి! పిల్ల కేమి! రంభలాగుంటుంది ఆ అమ్మాయి జాతకం కూడా చాలా బాగుంది! ఈసంబంధానికి వంకపెడతావేమిటిరా!".

"అవును నాకు పిల్ల నచ్చలేదు. పన్నేమి చేయమంటారు!".

"అదేమిటిరా! చిత్రంగా మాట్లాడుతున్నావు! మా అందరికీ ఆ పిల్ల నచ్చింది. నీకు నచ్చలేదా!".

"అవును! నచ్చలేదు".

"కాదుంది! చూడబోతే, నీకు యే సినిమా తారో అయితేతప్ప, మరొకరు నచ్చేటట్లులేదు .... చాలుకాని, నా మాటవిని, ఈ సంబంధం "సెటిల్" చేసుకుందాము... ఏమంటావ్!".

"మళ్ళీ అదేమాట! నాకు నచ్చలేదంటే, నన్నెందుకు బాధిస్తారు?".

"నీకంత యిష్టంలేకపోతే, మేము మాత్రము నీకు బలవంతముగా పెళ్ళి చేయగలమా!.... ఈ సంబంధం నాకైదుకోసచ్చింది. నీకుకూడా ఇష్టం అయితే, ఈ సంబంధం స్థిరపరచుకుందామనుకున్నాను. సరే, నీకు యిష్టము లేదంటే యేమిచేస్తాము? ఆ మాటే వాళ్ళకు చెపుతాను!" అన్నారు వరంధామయ్యగారు

"అదేమిటండి! వాడు తెలిసో తెలియకో, యేదో అన్నాడనుకోండి! వాడిమాట పట్టుపని బంగారు లాంటి సంబంధం చెడగొట్టు కుంటారుటండీ!" అంది శాంతమ్మగారు పూరుకోలేక.

"ఏమి చేస్తామే! వాడికిష్టం లేదంటుంటేనూ....".

"ఏరా!.... ఆఖరిమాట అడుగుతున్నాను. ఈ సంబంధం నీకు నచ్చలేదా" అంది శాంతమ్మగారు.

"నచ్చలేదమ్మా! నన్ను పూరికే బలవంత పెట్టకండి!" అన్నాడు కేశవరావు.

"ఇందులో బలవంతమేముంది నాకీ ఈ పిల్లను చేసుకుంటే బాగుండేది పిల్ల బాగుంటుంది. అన్ని పనులు, చేతనీవును జాతకంచూపిస్తే చాలా బాగుందన్నారట!

"సరే ఇంతకు రాసిపెట్టిలేదు. మనమేమి చేస్తాము!" అన్నాడు వరంధామయ్యగారు.

కేశవరావు బజారుకివెళ్లాడు. అతని మనస్సేమి బాగాలేదు. ఆందోళనలో యేమితోచడం లేదు. మనస్సులో సంఘర్షణ చెలరేగి, అతనికి పిచ్చెక్కిస్తున్నది.

పార్కుకువెళ్ళాడు. జనం అంతగాలేదు, ఒక్కొక్క రూ కాపీగా, కబుర్లుచెప్పుకుంటూ వస్తున్నారు. పావురాలు రెక్కలచప్పుడు చేసుకుంటూ, గాలిలో యెగురుతున్నాయి. చిన్నపిల్లలు చెట్లచాటున దాగుడుమూతలు ఆడుకుంటున్నారు. పార్కుమధ్యలోఉన్న లౌడ్‌స్పీకరు నుంచి సినిమాపాటలు వినిపిస్తున్నాయి. వేరుశనగకాయలు, బఠానీలు అమ్ముకునే కుర్రాడు అరుచుకుంటూ పార్కులో తిరుగుతున్నాడు. కేశవరావు వొకమూల చెట్లచాటునకూర్చున్నాడు. అతనికి మనశ్శాంతి లేకుండాపోయింది. తల్లిదండ్రుల మనస్సుకష్టప

భారతదేశంలో తయారయ్యే టాంకుకు పరీక్షలు

శ్రీ వై. బి. చవాన్‌చే నామకరణోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబరు 18

అవడిలోని టాంకుల నిర్మాణ కర్మాగారంలో తయారు చేయబడే మధ్యరకం టాంకును ఈ నెల 25 న పరీక్షిస్తారు. భారతదేశంలో తయారయ్యే మొదటి టాంకు యిది. వచ్చే సంవత్సరం ఆఖరునుంచి యిది ఈ కర్మాగారంలో తయారౌతాయి.

రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ సమక్షంలో ఈ పరీక్షలు జరుగుతాయి. రక్షణ మంత్రి ఈ కొత్త టాంకుకు నామకరణోత్సవం జరుపుతారు.

బ్రిటన్‌లోని మెస్సర్సు వికర్సు ఆరమ్‌స్ట్రాంగ్ కంపెనీ సహాయంతో ఈ టాంకును తయారుచేస్తారు. భారత సైన్యం అవసరాలకు అనుగుణంగా ఈ టాంకులోతగుమార్పులుచేర్పులుచేశారు.

నేషనల్-ఎకో

వారు యిచ్చే

3

సాటిలేని

ట్రాన్సిస్టర్ రేడియోలు

అన్ని నేషనల్-ఎకో ట్రాన్సిస్టర్ రేడియోలూ మాన్‌సూన్‌నైట్ రేడియోలంటే కాక అనేక ఏళ్ల పరిశోధన మరియు అనుభవముతో వలిమముగా తయారుచేయబడుతున్నాయి. ఈ రేడియోలు పొడవుకంటా విశ్వసనీయముగా పనిచేయుటలోని రహస్యము అదే.

ఈ రేడియోల బ్యాటరీలు పొగ్గైనవి, అతి నిశ్చలమైన మరియు నాణ్యమైన ధ్వని స్పష్టముగా, తత్రాపదముగా వినుటకు.

మీరు నేషనల్-ఎకో రేడియో కొంటే మంచి పని చేస్తున్నారు!

మోడలు నెం.-792: పెద్దవి మోడలు. 7 ట్రాన్సిస్టర్లు మరియు 2 డయోడ్లు, 3 బ్యాండులు. పొగ్గైన బ్యాటరీ. రు. 365-00



మోడలు నెం.-757: పెద్దవి మోడలు. 7 ట్రాన్సిస్టర్లు మరియు 2 డయోడ్లు, 6 బ్యాండులు. అందమైన బ్యాటరీ. రు. 415-00



మోడలు నెం.-775: పోర్టబుల్ ట్రాన్సిస్టర్ రేడియో. 7 ట్రాన్సిస్టర్లు మరియు 2 డయోడ్లు, 3 బ్యాండులు. ప్రత్యేకమైన లౌడ్‌స్పీకరు. ఫైనల్ లాడ్ పెరియర్ మరియు ప్రీమ్ పెరియర్ ఆడియోలు ఏర్పాటు కలవు. మైక్ మరియు రాయర్ జాక్ కలిగి స్టాండర్డ్ బ్యాటరీతో- రు. 328-00

రోజు రేసు రు. 20-00 అదనము దేశంలో ఎక్కడైన స్టాకులో చేర్చబడినవి. పన్నులు అదనము

నేషనల్-ఎకో

మన దేశముపు ఏకైక

మాన్‌సూన్‌నైట్ రేడియో!

జాతీయ రేడియో & అప్లయన్సెస్ లి. బొంబాయి - కలకత్తా - మద్రాసు - ఢిల్లీ బెంగళూరు - సికింద్రాబాదు - పాట్నా

JWT GRA. 3121

ప్రత్యేకాధికారం పొందిన డీలర్లు:

(1) కాళిదాస్ రేడియోస్ సుల్తాన్ బజార్, హైదరాబాద్, ఫోన్: 4594

(2) కాళిదాస్ బి. పురోహిత్ 6642, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, ఫోన్: 7292.

ఔషధ పరిశ్రమాభివృద్ధికి సోవియటు సహాయం

గతంలో మన పూర్వులు ఒక వైద్య విధానాన్ని అభివృద్ధి చేశారు. అదే రాబోవు కొన్ని శతాబ్దాల వరకూ ప్రజలకు ఉపయోగపడుతుంది. మూలికలనుంచీ మొక్కలనుంచీ తయారు చేయబడిన ఆయుర్వేద ఔషధాలుదేశములో ఇంకా ఉపయోగింపబడుతున్నాయి. కాని ఆధునిక వైద్యవిధానముపై ఆధారపడి తయారు చేయబడిన ఔషధాలే దేశంలో విరివిగా వేళ్ళూనుకున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులలోను వైద్య శాలలలోనూ ఈ మందులకు గిరాకీ ఎక్కువ అవుతోంది. అలాగే వైద్యులు గూడా ఈఆధునిక ఔషధాలను ఎక్కువగా సిఫారసు చేస్తున్నారు. ఈకొత్త మందులు బాగా పనిచేస్తున్నాయని ప్రజలు తెలుసుకున్నారు. ముఖ్యంగా యాంటిబయాటిక్సు సల్ఫామందులు బాగా పనిచేస్తాయని తెలుసుకున్నారు. ఇవన్నీ కూడ భారత దేశములో ఔషధ పరిశ్రమను క్రమంగా అభివృద్ధి చెందడానికి తోడ్పడ్డాయి.

చారిత్రకంగా చూస్తే భారతదేశములో ఆధునిక ఔషధాల ఉత్పత్తి 1860లో ప్రారంభమైంది. అప్పుడు దక్షిణభారతదేశంలోని నీలిగిరిలోను, బెంగాల్ లోని డార్జిలింగ్‌లోనూ సింకోనామొక్కలనుండి క్వినైన్ తీసే ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయి. తరువాత గత శతాబ్దపు చివరిభాగములో స్వర్గీయ ఆచార్య పి. సి. రే లాంటి భారతీయ ఔషధ పరిశ్రమలకు మార్గదర్శకులయినవారి కృషి ఫలితముగా కొన్ని సామాన్యమైన మందులు తయారీ ప్రారంభింపబడింది. దాని తర్వాత స్థానికంగా లేబరకగా లభించే కొన్ని మొక్కల నుంచి మందులను తయారు చేసే ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయి.

మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విదేశాలనుండి ఔషధాల దిగుమతి నిలిపివేయబడినందువల్ల, దేశానికి కావలసిన మందులను స్థానికంగానే తయారు చేయడానికి ప్రయత్నాలు జరిగాయి, అందులో కొంత అభివృద్ధి సాధించబడింది. యుద్ధానంతరకాలం ఆరంభదశలో ఔషధపరిశ్రమ గణనీయమైన అభివృద్ధిని సాధించినప్పటికీ, చాలా సందర్భాలలో అది దిగుమతి అయిన ఔషధాలు, ముడి పదార్థాల ఆధారంతో ప్రాసెసింగ్ పనిమాత్రమే చేసేది.

ఈవిధమైనపనుగు దిగుడుమార్గంలోనే భారత ఔషధ పరిశ్రమ కుంటినడకను కొనసాగించింది. ప్రజల ఆరోగ్యం కాపాడటం కోసం వారికి మందులు విరివిగా లభించేట్టు చేసే సమస్య స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని పీడించుకొంది. 1951-52 లో ప్రభుత్వం యీ రంగంలో ప్రవేశించి, ఆ పరిశ్రమను ఒక పద్ధతిలో పెట్టాలని నిశ్చయించినప్పటికి దేశం 15 కోట్ల రూపాయల మందులను దిగుమతి చేసుకుంటోంది. ఔషధ విచారణ కమిటీని నియమించడం, ప్రధానమైన ఔషధాలను దేశంలోనే తయారు చేయడానికి ఆ కమిటీ చేసిన సిఫారసులూ, ప్రభుత్వ రంగంలో హిందూస్తాన్ యాంటిబయాటిక్స్ లిమిటెడ్ నెలకొల్పి యాంటిబయాటిక్స్ మందులను ఉదాహరణకు పెన్సిలిన్‌ను ఉత్పత్తి చేయాలని నిర్ణయించడం, దేశపు ఔషధ పరిశ్రమాభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాయి.

ముఖ్యమైన మార్పు

ఆ పరిశ్రమను పూర్తిగా ప్రయివేటు రంగంలోనే వుంచాలని కోరేవారు కొందరు ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునేట్టు చేయడానికి ప్రయత్నించినా కూడా లెక్క చేయక ప్రభుత్వం ముందుకు సాగింది. పింప్రిలో హిందూస్తాన్ యాంటిబయాటిక్ ఫ్యాక్టరీ నెలకొల్పిన అనుభవంతో ఆతరువాత 1956 లో ఒక సోవియట్ నిపుణుల బృందాన్ని ఆహ్వానించడం జరిగింది. భారత దేశానికి వచ్చి స్వయంగాను సంపూర్ణంగాను పరిశీలన జరిపి సోవియట్ నిపుణులు తమ నివేదికను భారత దేశానికి సమర్పించారు. సర్వతోముఖమైన ఔషధ పరిశ్రమను నెలకొల్పడానికి భారత దేశానికి కావలసిన సమాచార సాధన సంపత్తి అంతా వుందని, ప్రధానమైన ఔషధాలను తయారు చేయవచ్చునని ఆ నివేదికలో తెలియజేశారు. అప్పటి నుంచే భారతీయ ఔషధాల పరిశ్రమలో గొప్ప మార్పు కలిగింది. కొన్ని ఔషధ పరిశ్రమలను నెలకొల్పడంలో సలహా యివ్వడం కోసం నిపుణులను పంపడమేగాక సోవియట్ యూనియన్ ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని ఇవ్వడానికి కూడా ముందుకు వచ్చింది.

దాని ఫలితంగా 1959 మే 29 న భారత, సోవియట్ ప్రభుత్వాల మధ్య ఒక ఒడంబడిక చేసుకోబడింది. దాని ప్రకారం, సోవియట్ ప్రభుత్వం యీ క్రింది పథకాలలో భారత ప్రభుత్వానికి సహాయం చేయడానికి అంగీకరించింది. యాంటిబయాటిక్ ప్రాజెక్ట్ (రుసికేశ్) సింథటిక్ డ్రగ్ ప్రాజెక్ట్ (హైదరాబాద్) శస్త్ర పరికరాల పరిశ్రమను [మద్రాసు] ఇవన్నీ ప్రభుత్వ రంగంలోనే నెలకొల్పబడతాయి. ఈ పరిశ్రమల నిర్మాణంలో అయ్యే విదేశీ మారకం ఖర్చులకుగాను సోవియట్ యూనియన్ భారతదేశానికి 9 కోట్ల 52 లక్షల రూపాయలు రుణం ఇస్తుంది.

మందులలోస్వయంపోషకత్వం

ఆవధకాలవివరాలలోకి పోకుండా వాటిఉత్పత్తి శక్తిఎంతో, భారతదేశం మందులలో స్వయం పోషకంగా వుండడానికి అవి ఎంత వరకు తోడ్పడుతాయో పరిశీలించడం అవసరం.

రుషికేశ్‌లో నిర్మింపబడేయాంటిబయాటిక్స్ పరిశ్రమ నిర్మాణానికి మొత్తం 22కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. సాలీనా అది ఉత్పత్తి చేసే మందుల ఖరీదు 28కోట్ల రూపాయలు 1965-66 లో అక్కడ తయారయే 65 టన్నుల పెన్సిలిన్, దేశపు అవసరంలో 70 శాతం వుంటుంది.

క్షయవ్యాధిని నయం చేయడానికి అత్యంత ప్రధానమైన స్టెప్టోమైసిన్ అనే మందును ప్రస్తుతం భారత దేశం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. దానికోసం సాలీనా 160 లక్షల రూపాయలు ఖర్చుపెడుతోంది. అది రుషికేశ్‌లో తయారై తద్విదేశీ మారకం పొదుపు అవడమేగాక, ఎంతో మందిని బలితీసుకుంటున్న క్షయ వ్యాధిని నిర్మూలించడానికి కూడా తోడ్పడుతుంది.

హైదరాబాద్ సనత్‌నగర్‌లోనిర్మింపబడుతూన్న సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ సాలీనా నాలుగుముఖ్యమైన గ్రూపుల మందులకు ఉత్పత్తి చేస్తుంది సల్ఫా మందులు, తయ నిర్మూలన మందులు, విటమినులు, నొప్పులను జ్వరాలను పోగొట్టే మందులు.

వాటిలో సల్ఫాడిమిడైన్, సల్ఫాగానడిన్, సల్ఫానిటామైడ్ సోడియం, సల్ఫానిల్ ఎమైడ్ అనేనాలుగు సల్ఫా మందులు 1965-66 నాటికి దేశపు అవసరంలో 50 శాతం కంటే ఎక్కువ ఉత్పత్తి అవుతాయి.

సనత్ నగర్‌లో ఉత్పత్తి అయ్యే 20 టన్నుల [సాలుకి] క్షయ నిర్మూలక ఔషధమైన ఐసోనియజిడ్ యాసిడ్ హైడ్రాజైడ్ [ఐ.ఎన్.హెచ్] 8 వ పంచవర్ష ప్రణాళిక అంతానికి, దేశపు అవసరంలో 1/5 వంతునుతీరుస్తుంది.

విటమిన్ మందులను దిగుమతి చేసుకోడానికి దేశం ప్రస్తుతం ఏంతో డబ్బు ఖర్చు పెడుతోంది. రక్తహీనత వల్ల, సరియైన ఆహారం లేక పోవడం వల్ల వచ్చే వ్యాధులకు అవి అవసరం. 1962-63 లో విటమిన్‌లను దిగుమతి చేసుకోడానికి 90 లక్షల రూపాయిలు ఖర్చుచేయబడింది.

ఇప్పుడీ సింథటిక్ డ్రగ్ పరిశ్రమ విటమిన్ బి-1, విటమిన్ బి-2 ఉత్పత్తి చేస్తుంది. అదే విధంగా జ్వరాన్ని పోగొట్టే మందులైన ఫెనాసిటిన్, ఎమిడోపైరైన్, మెటామిజోల్‌లను తయారు చేయడంలో కూడా ప్రథమ స్థానం ఆక్రమిస్తుంది.

సాలుకు 850 టన్నుల సింథటిక్ మందులను ఉత్పత్తి చేయడంతోపాటు, ఇతర ఔషధాలయాలలో ప్రాసెస్ చేయబడే ముఖ్యమైన పదార్థాలను కూడా సాలుకు2500 టన్నులుఉత్పత్తి చేస్తుంది ఆ పరిశ్రమ. అవిధంగా ఔషధ, రసాయనిక పరిశ్రమలకు దోహదమిస్తుంది.

మద్రాసులోని శస్త్రపరికరాల ఫ్యాక్టరీ 25 లక్షల శస్త్రపరికరాలను ఉత్పత్తి చేస్తుంది. ప్రస్తుతం అవన్నీ విదేశాలనుంచి దిగుమతి చేసుకోబడుతున్నాయి. అది సాలుకు 2 కోట్ల 80 లక్షల రూపాయల విలువగల పరికరాలనుఉత్పత్తిచేస్తుంది.జానివల్ల మొత్తం దేశానికి కావలసిన శస్త్రపరికరాలలో ముప్పాతిక పంతుసప్లయిఅవుతాయి.

సోవియట్ సహాయంతో నిర్మింపబడుతున్న యీ మూడు పథకాలకు మొత్తం 40 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. అవి పూర్తిగా పని చేయడం ఆలస్యమైతే సాలుకి 88 కోట్ల రూపాయల విలువగల మందులను, శస్త్ర పరికరాలను ఉత్పత్తి చేస్తాయి. దానివల్ల కోలెండంత విదేశీ మారకం పొదుపు అవుతుంది. ఒక్క మందుల దిగుమతి కోసమే సాలీనా 10 కోట్ల రూపాయలు ఖర్చు చేయబడుతోంది. అంతేగాక, అవి మూడవ పంచవర్ష ప్రణాళికలో ఉద్దేశింపబడిన విధంగా ఔషధాల ఉత్పత్తిని అధికం చేయడం, దిగుమతిచేసుకునే మందులకు బదులు దేశంలోని ముడిపదార్థాలనే ఉపయోగించి ఇక్కడేమందులనుతయారుచేయడం అనేదానిని నెరవేరుస్తాయి. సోవియట్ సహాయంతో నిర్మింపబడే యీ పరిశ్రమలు 1965-66నాటికిఉత్పత్తిని ప్రారంభిస్తాయి. బాల్గవ పంచవర్ష ప్రణాళిక అంతరమయ్యే నాటికి అవసరకులు మార్కెట్‌లో వుంటాయి. ప్రజలందరికీ ముఖ్యమైన మందులను సరసమైన ధరలకు అంద చేయడానికీ, వ్యాధులను అనారోగ్యాన్ని నిర్మూలించడానికీ ప్రభుత్వం తీసుకున్న ప్రతిజ్ఞ నెరవేరేటందుకు ఇవి తోడ్పడతాయి.

:ఓ.పి. మెహ్రోత్రా

తాండూరులో బియ్యం కొరత

తాండూరు, అక్టో 18

తాండూరు తాలూకాకు సంబంధించిన గ్రామాలలో ఆహార ధాన్యాల కొరతవల్ల, తిండిగింజల ధరలు విపరీతముగా పెరిగి పోవడమువల్ల ఆయా గ్రామ ప్రజలు చాల బాధపడుతున్నారు. హైదరాబాదు జిల్లాకలెక్టర్ తాండూరు తాలూకాకు సంబంధించిన గ్రామాల ఆహార పరిస్థితి ముఖ్యముగా మైల్వారం గ్రామప్రజల పరిస్థితిని స్వయంగా పరిశీలించి తగుచర్య తీసుకొని ఆహారధాన్యాల కొరతనివారణకు తెలకొల్పే సరుపాయాలు కల్పించాలని, తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీసిద్దప్ప పూనాళ్ళ విజ్ఞప్తి చేశారు.

తాండూరు పురపాలక సంఘ సభ్యులు శ్రీయుతులు హేరూరు గుండప్ప, నారాయణరెడ్డిగార్లు స్థానిక ప్రజలయొక్క సంతకాలతో సమకూర్చిన ఒక మెమొరాండమును రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ బలరామ రెడ్డి, రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ ఎమ్ ఎస్. అహ్మద్ సత్యగ్, హైదరాబాదు జిల్లాకలెక్టరు శ్రీ వి. ఎస్. రామన్ మరియు సివిల్ సప్లయిస్ కమీషనరు శ్రీ ఎన్.బాల్ చందర్‌గార్లకు సమర్పించారు.అందులో తాండూరు ఆహార పరిస్థితి చాల హీన స్థితిలో వున్నదనీ తాండూరుకు ప్రస్తుతము ఇచ్చే కోటాను పెంచవలయునని మరియు గేన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యాక్షుడు రైస్ డిపోలు నెలకొల్ప వలయునని విజ్ఞప్తి చేయబడినది.

(బ్ర. విలేఖరి)

నిజామాబాదులోని టీచర్ల సమస్యల పరిష్కారానికి హామీ

-గోలకొండ పత్రిక విలేఖరి-

నిజామాబాద్, అక్టో 18

తెలంగాణ విద్యా విషయంగా చాల వెనకబడి ఉన్నదనీ, దీనికి కారణ ఇక్కడ కళాశాలలు, ఉన్నత పాఠశాలలు తక్కువ ఉన్నాయనీ, ఉపాధ్యాయులవసుల్యలు అపరిష్కృతంగా ఉన్నాయనీ వాటి పరిష్కారానికి చర్యలు గైకొనవలసినవనీ,నిజామాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె.ఆర్. రాజారెడ్డి ఈమధ్య జిల్లా ఉపాధ్యాయ సంఘము తరపున జరిగిన సన్మాన సభలో పైవిధముగా పేర్కొన్నారు.

జిల్లాఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ కె.కొండలరావు స్వాగతోపన్యాసముఇస్తూ శ్రీ రాజారెడ్డికి విద్యా విషయమై చాలశ్రద్ధఉన్నదనీ కామారెడ్డిలో వీరి ప్రయత్నమువల్ల కళాశాల ఏర్పడినదనీ, ఉపాధ్యాయుల సమస్యలు, కష్టనిష్ఠూరములను తెలుసుకొని తగుచర్య తీసుకొనగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

మల్టిపర్పస్ హైస్కూల్ హెడ్ మాస్టర్ శ్రీ రాంచంద్రసింగ్, శ్రీ దేశపాండే మాట్లాడినారు.

కార్యదర్శి శ్రీ ఆర్. రాజమౌళి కృతజ్ఞతలు తెల్పారు.

ఈ సమావేశములో సమితి ఉపాధ్యాయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. పైసభలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యం. బహ్మానందరావు, జిల్లా పరిషత్తు డిప్యూటీ కార్యదర్శి శ్రీ మార్కండేయులు కూడ పాల్గొన్నారు.

శ్రీ హథీ గోవా పర్యటన

పాంజిమ్, అక్టోబరు 18

కేంద్ర పాలిత ప్రాంతపు సర్వతోముఖాభివృద్ధికి జరుగుతున్న కృషిలో గోవాకు కేంద్ర ప్రభుత్వ మద్దతు తప్పక ఉండగలదని దేశీయాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ జైసుకులాల్ హాథీ నేడిక్కడ ప్రకటించారు-

గోవాపాలనా విషయాలు గత సెప్టెంబరు 1వ తేదీన విదేశాంగశాఖ నుండి దేశీయాంగశాఖకు మారిన తరువాత ప్రప్రథమ పర్యాయం శ్రీ హాథీ ఇక్కడకు వచ్చారు.

గోవాలో జరుగుతున్న అభివృద్ధిని ప్రత్యక్షంగా, పరిశీలించి అక్కడి పరిపాలకులు ఎదుర్కొంటున్న సాధక బాధకాలను తెలుసుకొని వారికి తోడ్పడే చర్యలు గైకొనే ఉద్దేశ్యంతో తాను స్వయంగా ఇక్కడికి రావటం జరిగినదని శ్రీ హాథీ వివరించారు.

గోవా,డయ్యూ,డామన్ సీనియరు అధికారుల సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ ప్రజల ఇబ్బందులను తొలగించి ఈ ప్రాంతాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి పరచేందుకు కృషి చేయడం అధికారులకర్తవ్యమని మంత్రి ఉద్బోధించారు.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ బండోడ్కరు, సమాచారశాఖా మంత్రి, న్యాయశాఖామంత్రి కూడా హాజరయినారు.

అంతకుముందు శ్రీ హాథీ కొన్ని ప్రాంతాలను పర్యటించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.

హైదరాబాద్-ఎ

మంగళవారం అక్టోబరు 20

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము కార్యక్రమ వివరణ, 6-40 ఆం॥వా, 6-45 భక్తిరంజని, -విజయవాడ నుండి 8లే 6-55 సూక్తి ముక్తావళి,7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తి పాటలు), 7-30 సి. వరలక్ష్మి 7-45 కుమారు పిస్సే: ఖయాల్ 8-00 ఆం-వా, 8-15 విజయవాడవలె8-30 విజయవాడవలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 11-45ఉన్నత పాఠశాలలకు స్త్రీలు ఇంటిపనులను మించి ఇతేమి చేయరాదు చర్చ ప్రశ్నావళి పాఠశాలలనుంచి వచ్చినవార్తలు 12-15 పైనులు అలిదీన్: ఘజల్ 12-30 కార్మికుల కార్యక్రమము కార్మికుల కొసగిన మేళ్ళు ప్రసంగం అభ్యుదయ వేదిక 1-00 వనితావాణి -విజయవాడ నుండి 8లె- 1-30 వాద్యగోష్ఠి నిలయవిద్వాంసులు 1-40 హిం-వా' 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, పైనుల్ అలిదీన్: ఘజల్ 2-10 ఉ-వా, 2-20 సుబద్ధ సంగీత్: సూర్యహాస్ బేగం 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6.05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 హైదరాబాద్ విలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ విలె, 7-30 నగరవాణి నగరలోకులకు డాక్యుమెంటరీ చిత్ర సమీక్ష సి ధర్మారావు 7-45రేడియో వార్తావాహిని 8-00 పద్యరూపకం -విజయవాడ నుండి 8లే- 8-30 కేదార్ నాథ్ కీ యాత్రా ప్రసంగం -హిందీ-యశ్వంత్ సింహ 8-45ఈ మాసపు పాట: 8-50 విరామసంగీతం 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం-వా, 9-15 ఉ-వా; 9-30 శ్రీ రంగాచారి ప్రసంగం 10-00 కుమార్ పిస్సే ఖయాల్ 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

69.42 మీ (8655 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥3-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ [6120 కిలోసై]

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

[హైదరాబాద్ మాత్రమే]

మ॥11-45 హైదరాబాద్ ఎ వలె 2-10 పి. అరుణవలం: నాదస్వరం 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జానపద గేయాలు 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-30 అయచితం; 8-45 హైదరాబాదు ఎ వలె, 9-15 విజయవిపంచి దేశ చరిత్ర-ఆధ్యాత్మిక దర్శనం గోష్ఠి పాల్గొనువారు: రెవ. ఎ. బి. మానిలా మణి, డా॥ ఎస్. శ్రీదేవి 9-30 హైదరాబాదు ఎ వలె, 10-00 సి.వరలక్ష్మి 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాదు-సి

215.9 మీ (1220 కిలోసై)

వివిధ భారతి (8లే)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము ప్రసారవివేచనలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: వెంకటాద్రిస్వామి కీర్తనలు 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం కదంబ కార్యక్రమము 7-30 ఆర్. వి. గుడిహాల్: సితార్ 8-00 ఆం-వా, 8-15 ప్రాంజలి 8-30 మిట్టదొడ్డి సత్యవతి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 వాద్య సంగీతము 11-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి 8లే) 12-15 వార్తలు-వ్యాఖ్యలు12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదు నుండి 8లే) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము, నవోదయము నిధిరాకృష్ణశాస్త్రి గేయం ఆరోగ్యానికి ఆంతరాయాలుడాక్టరుగారి ప్రసంగము మీరుకోరిన పాట ప్రోతల ఉత్తరాలు 1-30 గానసుధ 1-40 హిం. వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన,ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము 6 20 గ్రామస్థుల రేడియోగోష్ఠి ప్రత్యుత్తరవేదిక కొత్త రకం చెరుకు మంగడు సంభాషణ ప్రకటనలు, ధరలు, వాతావరణం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము ఫిల్మ్ గీతం విశేషాలేమిటి చేయుగల విన్నపాలు 7-30 ఫిల్మ్ సంగీతం 7-45రేడియోవార్తావాహిని (హైదరాబాదు నుండి 8లే), 8-00 ఏకాంకం పద్యరూపకం రచన: ఆంధ్యాల పాపయ్యశాస్త్రి "తరుణశ్రీ" 8-30 ఉభయకుశలోపరి-శోకల ఉత్తరాలకు జవాబులు 8-45 లలిత సంగీతం, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో 9-25 విరామ సంగీతము, 9-30 ఢిల్లీ నుండి 8లే 10-00 మిట్టదొడ్డి సత్యవతి 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధ భారతి [8లే]

కడప

265.5 మీ (1130 కిలోసై

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై

సా॥6-00 నుండి రా॥9-30 వరకు

చండీగఢ్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రుల సమావేశం

చండీగఢ్, అక్టో 18

చండీగఢ్‌లో నవంబరు 11 వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరుగనున్న రాష్ట్రాల గృహ నిర్మాణశాఖా మంత్రుల సమావేశం దేశంలో గృహ నిర్మాణ కలాపాల పెంపుదలకు ఒక ఖచ్చితమయిన కార్యక్రమంనిర్ణయించగలదని ఆశిస్తున్నారు. కేంద్ర నిర్మాణాలు, గృహాల శాఖా మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా ఆ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

దేశంలో గృహాలకొరతను నివారించడానికి కూర్చుటట్లు ఏర్పాటుచేసే విషయాన్ని గురించి ఈ సమావేశం తొలిసారిగా పరిశీలిస్తుంది. ఈసమస్యను పరిశీలించడానికి ప్రణాళికా రచనా సంఘం సభ్యుడు శ్రీ యం.యస్. ధాకరు నాయకత్వాన ఒక ఇంజనీర్ల సంఘాన్ని లోగడే నెలకొల్పారు.

గృహాల కొరతను నివారించడానికి కేంద్రగృహాలు, నిర్మాణాల మంత్రిత్వ శాఖ రూపొందించిన చతుస్సూత్రి పథకాన్ని ఈ సమావేశం చర్చిస్తుంది. పెరుగుతున్న పట్టణాల చుట్టుప్రక్కల నివేశనస్థలాల సేకరణకు అభివృద్ధి నిధి యేర్పాటు కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ గృహనిర్మాణసంస్థల ఏర్పాటు భవన నిర్మాణ ఖర్చుల తగ్గింపు నిపుణ కార్మికుల సంఖ్య పెంపుదల గృహ కొరతను గురించి సమూనా సర్వేల నిర్వహణ ఆ పథకములోని ముఖ్యాంశాలు. దేశంలోని బీద వర్గాల వారికీ, గ్రామీణుల గృహ నిర్మాణ కార్యక్రమాలకు విశేష ప్రాధాన్యం యిస్తారు. గృహ నిర్మాణ పథకాల నిధులను లోగడవలె యితర కార్యక్రమాలకు వినియోగించకుండా కట్టుదిట్టం చేస్తారు.

నగర పాలికాలలో గృహనిర్మాణ పథకాల విలీనం గురించి కూడ ఈసమావేశం పరిశీలిస్తుంది ప్రస్తుతంఅమలులో ఉన్న 9 గృహ నిర్మాణ పథకాలను రెండువర్గాలకింద చేస్తారు. అవి ఇవి: మధ్యాదాయ, స్వల్పాదాయ వర్గాల గృహ నిర్మాణ పథకం, పారిశ్రామిక కార్మికుల గృహ నిర్మాణ పథకం' మురికివాడల నిర్మూలన పథకం.

—....

కామ్సానపల్లి గ్రామంలో కలరా వ్యాధి

కామ్సానపల్లి, అక్టో 19

కాండూరు తాలూకా మైల్వారం సమీపమున కామ్సానపల్లి గ్రామంలో గతవారం కలరా వ్యాధివల్ల ఇద్దరు మరణించారు. వెంటనే తగు చికిత్స గైకొనడమువలన కలరా వ్యాధి అదుపులోనికి వచ్చినది.

"నేడు మన ప్రధాన సమస్యలలో సుస్థిరమైన, పటిష్ఠమైన నవ భారత - నిర్మాణానికి ప్రజలలో ఐకమత్యాన్ని, దేశ సమైక్యతను సాధించుట కంటె ముఖ్యమైనది మరియొకటి లేదు."

లాల్ బహద్దుర్ శాస్త్రి
ప్రధాన మంత్రి

"ఈ సమరము ఎన్నాళ్ళు కొనసాగినా, ఎన్ని కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చినా, ఎన్ని త్యాగాలను చేయవలసి వచ్చినా, దేశ స్వాతంత్ర్యాన్ని దేశ సమైక్యతను కాపాడి తీరుతామనే మన దేశ ప్రజల దృఢ నిశ్చయాన్ని నేను పునరుద్ఘాటిస్తున్నాను.

దేశ పటిష్ఠతను, దేశ సమైక్యానికి స్థిర నిశ్చయముతో కృషి చేస్తానని ప్రతిజ్ఞ తీసుకొంటున్నాను."

(దేశ సమైక్యతా దినమైన అక్టోబర్ 20వ తేదీనాడు తీసుకోవలసిన ప్రతిజ్ఞ)

దేశ సమైక్యతలోనే మన శక్తి ఇమిడి వున్నది

DA 64/331

జ్ఞాపకముంచుకొనండి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు బాండ్లు 1976

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే

మూలధనము మరియు వడ్డీ (5 శాతం) గ్యారంటీగా చెల్లించబడును

ప్రారంభం తేది: 19.10.1964 ముగింపు తేది: 24.10.1964

మంచి వడ్డీ అమర్చును,

మీ ఆదాయమును బాండ్లలో డిపాజిట్టు చేయండి

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

సికింద్రాబాద్ తూర్పరన్ డివిజన్‌లో ఈ క్రింద తెలుపబడిన జోనులయందు పెక్షనల్ కాంట్రాక్టుల కొరకు టెండరు నోటీసులను అందచేయు అభరు తేది ఇదివరలో 14-9-64 తేదీ గల నెం. SC/WE.186. W/8 రు గల

పరిణామాలు

(రెండవ పేజి తరువాయి)

ఇదులో బలవంతం యేమిలేదు" అంది శాంతమ్మగారు.

"సరే లే! వెళ్ళిపడుకో! పొద్దుపోయింది" అన్నాడు పుస్తకంబల్లమీదపడేస్తూ శాంతమ్మగారు ఆ గదిలో నుంచి వెళ్ళి తన గదిలో పడుకుంది. కేశవరావు లైట్ ఆర్పేసి పడుకున్నాడు.

మర్నాడు అతను హైదరాబాద్‌కు ప్రయాణం అయ్యాడు. అతని శలవు అయిపోవడంవలన, యింట్లో వాళ్ళు అత్యంతరం చెప్పలేదు. నిజానికి, అకస్మాత్తుగా అతను తిరిగి వెళ్ళిపోదామనుకున్నా, యింట్లోవాళ్ళు అతని ప్రయాణం ఆపలేరు.

× × ×

నాలుగురోజులు గడిచాయి. కేశవరావు మామూలుగా సరోజను కలుసుకోవడానికి ఆమె గదికి వెళ్ళాడు. అతను ముందు గదిలో కూర్చుని వుండగా, సరోజ లోపలకు వెళ్ళి కాఫీ తీసుకువచ్చి యిచ్చింది, అతను కాఫీ త్రాగుతూ వుండగా.

"ఏమిటో! ఈసారి మీరు యింటికి వెళ్ళివచ్చాక మూడ్స్‌లో లేరే!" అంది సరోజ నవ్వుతూ.

లేకేమి! మా మూలుగా లేను" అంటూ నవ్వాడు కేశవరావు.

"ఏమిటో, యెప్పుడూ పరధ్యాన్నంగా వుంటున్నారు! మనస్సులో యెదో బాధపడుతున్నట్లున్నారు!"

"అబ్బే! ఏమిలేదు"

"కాదు లెండి! ఏదో వుంది! చెప్పడానికి సంకోచిస్తున్నారు.... ఎప్పుడూ యెదో ఆలోచిస్తూ, పరధ్యాన్నంగా వుంటున్నారు. నేనుమూడురోజుల నుంచి గమనిస్తున్నాను. ఎమిటి మీమనస్సులోనిబాధ!" అంది సరోజ

"బాధాలేదు,గీధలేదూ! మామూలుగానే వున్నాను" అన్నాడు కేశవరావు

"కాదులెండి! ఏదోవుంది. మీరు చెప్పకపోతే, నామీదవొట్టె! "ఒట్టే అస్త్రం ప్రయోగించింది సరోజా

"కేశవరావు యిరుకున పడ్డాడు. సరోజ తనపరిస్థితి పసిగట్టుతుందని అతను అనుకోలేదు. అకస్మాత్తుగా, ఆమె బలవంతంచేయడంతో, యేమి సమాధానం చెప్పడానికీ తోచిలేదు. అతనుకంగారులో "ఏమీలేదు! నా పెళ్ళివిషయమే!"అన్నాడు

"ఆ!..ఏమయింది? అంది సరోజ ఆదుర్దుగా "ఏమికాలేదు! నేమళలవులకు మావూరు వెళ్ళినప్పుడు రెండు మూడు సంబధాలువచ్చాయి. నేను చూసి నచ్చలేదు అనిచెప్పాను. మా అమ్మకూ, నాన్నకూ, చాలాకష్టం వేసింది. మాఅమ్మతుద్పింది. అయినా, నేను మనస్సుమార్చుకోడం యిష్టంలేక, నిర్మొహమాటంగాతిరి సంబంధమూ వద్దు పొమ్మని చెప్పేసివచ్చాను"

"అందుకు, యిప్పుడు బాధపడుకున్నారా!".

"అబ్బే బాధయెందుకు!".

"కాదులెండి! మిమ్మల్ని వెంచి పెద్దచేసిన తల్లిదండ్రులమాట అవధాటానికి మీకు బాధగానేవుంటుంది. ఇందులో విచిత్రమేమీలేదు.

"అదికాదు సరోజా, నేను వాళ్ళకు యెటువంటి వాగ్దానమూ ఇవ్వలేదు. నా మాట నమ్ము!" మనస్సులో కల్లోలము చెలరేగుతుంటే, మనుకారానికీ, కర్తవ్యానికిమధ్య సంఘర్షణ జరుగుతుంటే, యేమిచేయడానికి తోచక, నిస్సహాయ స్థితిలో, అతను మాట్లాడుకున్నాడు. సరోజకు అన్యాయము చేయలేడు. తల్లిదండ్రులను దూరము చేసుకోలేడు ఆ బాధతోనే ఆవేశంలో మాట్లాడుతున్నాడు.

"మీ ధోరణిచూస్తే, నాకు అన్యాయము చేస్తారని భయమేస్తున్నది!" అంది సరోజ ఆవేశంలో.

"లేదు, సరోజా! నామాట నమ్ము? నిమ్మతప్ప యింకెవరినీ చేసుకోను".

"ఏమో! మీ తల్లిదండ్రులు బలవంతంచేస్తే నా కిచ్చినమాట మరచిపోగలరు!".

"నీవు అవసరంగా యేమిటో వూహించుకుని బాధపడుతున్నావు! నా మాటయందు విశ్వాసంవుంచి నిశ్చింతగావుండు!" అన్నాడు కేవళరావు

పరిస్థితి యింతవరకూ వచ్చాక. నాకు యేమిజరుగుతుందోనని చాలా భయంగా వుంది- మీనాన్నగారు ఎలా అయినా. మీపెళ్ళి త్వరగా చేయాలని తాపత్రియ పడతారు. మీరు యెంతకాలం వాళ్ళకు యీ విషయం తెలియకుండా గోప్యంగా దాచగలరు! ఈరోజే, వాళ్ళకు యిక్కడ పరిస్థితి వివరిస్తూ వుత్తరం వ్రాయండి త్వరలో మన వివాహం జరగడానికి ఏర్పాటు చేయండి".

"అలాగే!".

అలాగే అంటే కాదు! నాకు మాట ఇవ్వండి" అంది సరోజ నే యి చూస్తూ, కేశవరావుఆమె చేతిలోచేయి వేశాడు.

ఆరోజు రాత్రి. అతని గదికి వెళ్ళి పడుకున్నాడు అతనికినిద్రపట్టడంలేదు కాలేజీలో చదువుకునే రోజుల్లో జరిగిన విషయాలు జ్ఞాపకం రాసాగాయి- ఆరోజుల్లో సెలవులు యెప్పుడు వస్తాయా అని యెదురుచూసేవాడు. ప్రతి నెలా మనిఆర్డర్ వస్తుంటే, తండ్రి ఆడబ్బు పంపడానికి యేమి బాధలు పడుతున్నాడో అని తలచుకుని జాలిపడేవాడు. తనతండ్రి యెన్ని బాధలు పడుతున్నా, ఆయన వ్రాసే ఉత్తరాలలో, ఆయన ఆవస్థలు యేకరువుపెట్టేవాడు కాదు- తనకు తెలిస్తే, బాధకలిగి, చదువుమీద శ్రద్ధ చూపలేక పోతాడేమోనని ఆయన వుద్దేశం! నిజానికి, తనకు యింటిదగ్గరపరిస్థితులు తెలియనివి యేమికావు.... సెలవులు యివ్వగానే, వెంటనే, తన స్వగ్రామానికి తను ప్రయాణం అయేవాడు ఈరోజు, పెరిగి పెద్దవాడయాక ఉద్యోగంలో చేరి స్వతంత్రుడు అయినాక, వాళ్ళతో తనకు నిమిత్తము లేకుండా పోతున్నది. నాన్నడబ్బుకోసం వాస్తే పంపడానికి తన చేతిలో యేమి వుండటంలేదు. తనకొచ్చే మూడువందలు తన ఖర్చులకీ సరిపోతున్నది. మొన్న యింటికి వెళ్ళినప్పుడు అంత ఖర్చులు యేమిటిరా అని తల్లి అడిగితే, యేదో సమాధానం చెప్పాడు. అంతే కానీ నిజం చెప్పలేకపోయాడు.

సరోజ తన జీవితంలో చిత్రంగా ప్రవేశించింది. ఆమె తన ఆఫీసులో టైపిస్టుగా పని చేస్తున్నది. చాలా అందంగా వుంటుంది. ఆమెలోని ఆకర్షణే తన ప్రణయానికి దారితీసింది పరిచయంగా ప్రారంభమై, త్వరలోనే ప్రేమగా పరిణమించింది. ఈరోజు ఆమె నువిడిచి జీవించలేనిస్థితిలోకి వచ్చాడు. ఆమెను వివాహంచేసుకుంటానని మాటఇచ్చాడు ఆనమ్మకముతోనే ఆమె తన సర్వస్వం తనకు అర్పించింది. ఆమె ఆకర్షణకు కట్టుబోలేక ఋణకోశేకములో జీవితంలో తప్పటడుగువేశాడు త్వరలో తను తండ్రికాబోతున్నాడు. ఈ విషయం తలచుకున్నప్పుడల్లా మనస్సుకు బాధ కలుగుతున్నది. సరోజకు యిచ్చిన వాగ్దానాన్ని విస్మరించలేడు ఇక ఈ పరిస్థితులలో, తల్లిదండ్రులకు శాశ్వతంగా దూరంకాకతప్పదు. వారు ఈ వర్ణాంతర వివాహం ఆమోదించలేరు అదే అతనిబాధ!.... పోనీ తండ్రికి పరిస్థితి వివరిస్తూ వుత్తరం రాస్తే, ఆయన తనసుఖంకోరి ఈ వివాహానికి అంగీకరిస్తారేమో!....లేదు! అలా యెన్నటికీ జరుగదు. ఆయన యెన్నటికీ తనను క్షమించలేరు. కనుక ఆయనకు తెలియకుండనే ఈ వివాహం జరగాలి.

సరోజను వివాహం చేసుకుంటే, ఎన్నో సమస్యలు వుత్పన్న మవుతాయి వర్ణాంతర వివాహం చాలా సాహసముతో కూడుకున్న వ్యవహారం! తన బంధువులందరికీ దూరమవుతాడు. ప్రతివాళ్ళూ తనని వేలెట్టి చూపుతారు. తను యెక్కడ శుభకార్యము జరిగినా, వెళ్ళేందుకు వీలులేదు. ఏకాకిగా, జీవితం గడపాలి. అంతేకాదు! తనకు పుట్టబోయే పిల్లల భవిష్యత్తు కూడా, తనలాగే వుంటుంది. వారి వివాహం కూడా సమస్యలుగా పరిణమిస్తాయి. వుహుం! అలా యెన్నటికీ జరుగకూడదు. తను అందరికీ దూరముగా బతకలేడు.

ఆరాత్రి అతనికి సరిగా నిద్రపట్టలేదు. మర్నాడు కేశవరావు హాటాత్తుగా వొక నిర్ణయానికి వచ్చాడు. సరోజను పెళ్ళిచేసుకొని. తన బంధువులందరికీ దూరంకావడం యిష్టంలేక తండ్రికి వచ్చిన సంబంధానికి తన అంగీకారం తెలియచేస్తు ఉత్తరం వ్రాశాడు. అతని మనస్సు కొంత తేలికయింది. సరోజ యింటికి యికవెళ్ళకూడదనుకున్నాడు.

— .... —

ఉత్తరం చదువుకున్న పరంధామయ్యగారు చాలా సంతోషించాడు- కొడుకుదగ్గరనుంచి యిటువంటికబురు వస్తుందని ఆయన అనుకోలేదు. అందుకే, అమితానందంతో భార్యను కేకేశాడు. సమాధానం రాకపోతే మళ్ళీ కేకేశాడు.

"ఏమిటండీ! ఆ పొలికేకలు?" అంటూ శాంతమ్మగారు వచ్చింది.

"మనఅబ్బాయ్ ఉత్తరం వ్రాశాడు మనం మొన్న చూసివచ్చిన సంబంధానికి వాడు వొప్పుకున్నాడు. త్వరలో ముహూర్తం పెట్టించమంటూ వ్రాశాడు. ముహూర్తం నిశ్చయంకాగానే, తెలియపరచమన్నాడు" అన్నారు పరంధామయ్యగారు.

"ఎంతచల్లని కబురువిన్నాము! నాకుతెలుసు. అబ్బాయ్ ఈ సంబంధానికి వొప్పుకొంటాడని.... పిల్లకేమి! రంభలాగుంటుంది! వాడికి నచ్చకుండా యెలావుంటుంది? మొదట్లో వాడికి యిష్టంలేక, యేదోఅన్నాడు. అలోచించుకుని వ్రాసినట్లున్నాడు" అంది శాంతమ్మగారు.

"ఇంతకూ రాసిపెట్టివుంటే, కాదనడము వాడితరమా!" అన్నారు పరంధామయ్యగారు-

"సరే! మీరు వెంటనే పెళ్ళిముహూర్తము పెట్టుకుని శాంబూలాలువుచ్చుకురండి" అంది సంతోషంలో.

"చాల్లే! సంతోషములో వాళ్ళయింటికి పరుగెత్తమంటావేమిటి! వాళ్ళు మనయింటికి రావడంఆచారం మర్యాద! ఇవాళో, రేపో ఆయన మనయింటికి యెలాగూ వస్తాడు- వచ్చినప్పుడు అన్ని విషయాలు మాట్లాడుకుందాము- మనం ముందుగా పిల్ల నచ్చిందనిచెపితే, పెట్టు తక్కువ అవుతుంది- కట్నం విషయములో నిర్మొహమాటంగా వుండేందుకు వీలులేదు- తెలిసిందా!" అన్నారాయన.

"సరే! అలాగేలెండి!" అన్నట్లు. అమ్మాయికూడా మంచి సంబంధం చూడండి- త్వరలో ఆపెళ్ళికూడా చేసేస్తే, యిక నిశ్చింతగా వుండవచ్చును-

"ఈ ఊళ్ళోనే మంచిసంబంధము వొకటివుంది. రాజశేఖరముగారని, నీకుతెలిసేవుంటుంది- వాళ్లఅబ్బాయ్ బి- ఏ- ప్యాసయాడు- ఏదో వుద్యోగము చేసుకుంటున్నాడు- నాలుగు వేలు కట్నంపోస్తే, ఆ సంబంధము ఖాయం చేసుకోవచ్చును-"

ఇంకా ఆలోచించడందేనికి! పెళ్ళి ఖర్చులుపోను కొంతడబ్బు యెలాగూ మిగులుతుంది- రేపుక. అమ్మాయ్ వెళ్ళికూడా చేసేయవచ్చును" అంది శాంతమ్మగారు-

మర్నాడు రాఘవయ్యగారు, పరంధామయ్యగారి యింటికి వచ్చాడు, ఆయనకు మర్యాదచేసి కూర్చోపెట్టాక, అసలువిషయం ప్రస్తావనలోకి వచ్చింది.

"అబ్బాయ్ పిల్ల నచ్చలేదంటూ యేదోసెలవిచ్చాడు. మేము తెలిపితే, చివరికి విన్నాడు" ఉంటూ మొదలు పెట్టారు పరంధామయ్యగారు రాఘవయ్యగారు ఈ సంబంధం యెక్కడ చేయిజారి పోతుందో అనే ఆదుర్దాలో యెనిమిదివేల కట్నం, అత్తగారు, ఆడపడుచు లాంఛనాలు అన్నింటికీ అంగీకరించి, మూహూర్తం, నిశ్చయం చేయించుకుని, వెళ్లారు. ఆరోజు పరంధామయ్యగారు యెంత సంతోషించారో! ఇన్నాళ్ళకు, పిల్లవాడి పెళ్ళి నిశ్చయం అయింది. ఇక పిల్ల పెళ్ళి కూడాచేస్తే, నిశ్చింతగా వుండవచ్చును.

వెంటనే కూతురు పెళ్ళికి కూడా యేర్పాట్లు చేసుకున్నారు. పెళ్ళి చూపులు అయినాయి' నా గువేలు కట్నం యిచ్చేటట్లు యేర్పాటు చేసుకుని, ఆపెళ్ళికి కూడా శాంబూలాలు పుచ్చుకుని, యింటికి వచ్చారు.

"ఇక జీవితంలో దిగులులేదు మనకు.....రెండు పెళ్ళిళ్ళు అయిపోతే, నిశ్చింతగా వుంటవచ్చును" అన్నారు పరంధామయ్యగారు ఇంటికి రాగానే.

"కల్యాణం వచ్చినా, కక్కువచ్చినా ఆగదంటారు! ఆమాట వూరికే అన్నారా!" అంది శాంతమ్మగారు.

ఆరోజు మధ్యాహ్నం, పరంధామయ్యగారు భోజనంచేసి పడుకున్నారు. ఇంతలో పోస్టుమన్ ఉత్తరం ఇచ్చి వెళ్ళాడు. కవరుచించి, ఆదుర్దాగా, లోపలవున్న ఉత్తరం తీసి చదువుకున్నారు పరంధామయ్యగారు.

నాన్నగారికి, నమస్కారములు, మీరంతా క్షేమమని తలుస్తాను.

నేను వ్రాసిన వుత్తరం అందిందనుకుంటాను. ఆ ఉత్తరం నాకు యేమి తోచని పరిస్థితిలో, వొకనిర్ణయానికి రాలేక ఆవేశంలో వ్రాశాను. తర్వాత ప్రశాంతంగా ఆలోచించుకుని నా నిర్ణయం మార్చుకున్నాను, నేను లోగడ వ్రాసిన ఉత్తరం చూసుకుని నా వివాహానికి ఏర్పాట్లు చేసుకునివుంటే, వెంటనే మీ ప్రయత్నాలు విరమించండి.

నేను సరోజ అనే అమ్మాయిని ప్రేమించాను. ఆమె మా ఆఫీసులో పనిచేస్తున్నది. ఆమెను పెళ్ళి చేసుకుంటానని ఆమెకు వాగ్దానం చేశాను. నామాట నిలబెట్టుకోవడం కోసం నిన్న ఆమెను "రిజిష్టరు మేరేజి" చేసుకున్నాను. ఇది వర్ణాంతర వివాహం! మీరు ఈ వివాహాన్ని ఆమోదించలేదని నాకు తెలుసు. అందుకే, మీ అనుమతి లేకుండా వివాహం చేసుకున్నాను. అందుకు క్షమించి, మన్నించండి.

నేను మీరు కోరిన విధంగా వివాహము చేసుకుని, మీకు సంతోషం కలిగిద్దామని ప్రయత్నించాను. నా మనస్సులో సంఘర్షణ చెలరేగి వొక నిర్ణయానికి రాలేకపోయాను. నామీద యెన్నో ఆశలు పెట్టుకుని,యిన్నాళ్ళు పెంచి పెద్దచేసిన మిమ్మల్ని దూరం చేసుకోనలేక, అటు సరోజకు యిచ్చిన వాగ్దానాన్ని విస్మరించలేక యెతో బాధపడ్డాను. చివరకు సరోజను వివాహము చేసుకొనడానికే నిర్ణయించుకున్నాను. ఆమెకు అన్యాయం చేయడానికి నామనస్సు అంగీకరించలేదు. మీరు కోరిన విధంగా సాంప్రదాయ వివాహం చేసుకొనడానికి సమయం మించి పోయింది. నేను త్వరలో తండ్రిని కాబోతున్నాను: నా కర్తవ్యం విస్మరించి ఈ పరిస్థితిలో మరొకరిని వివాహం చేసుకొనడం అన్యాయం, అక్రమం!.....మీరు నన్ను హృదయ పూర్వకంగా క్షమించగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు
కేశవరావు.

దేశపురోభివృద్ధి కృషిలో సైనికుని పాత్ర

న్యూఢిల్లీ అక్టోబర్ 18

దేశరక్షణకు ఖర్చుపెట్టే సొమ్ము అంతా వృథాఅనీ, దాని వల్ల వచ్చే ప్రతిఫలం ఏమీ వుండదనీ అనుకోటం మనకు అలవాటుగా వచ్చింది. యుద్ధం వల్ల నిల్వుండీ, పరికరాలూ నష్టము కావడమే గాక, మానవాళ్ళున్నతికి యుద్ధం ప్రతిబంధకం, అందువల్లనే

"శాంతి"కోసం సదా ప్రార్థనలు జరపడం- వాస్తవిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే, రక్షణావసరాలను విస్మరించడం ఆత్మహత్యా సదృశం.

మనసైనికబల విస్తరణ దేశాభివృద్ధికి పరోక్షంగాతోడ్పడిందంటే వింతగానే కన్పిస్తుంది. సైనికుడు మునిని హతమార్చడములోనే సిద్ధహస్తుడనీ, మానవ రక్షణ అతనికి తెలియదనీ మన విశ్వాసం. వ్యక్తియొక్క పరిపూర్ణ వికాసానికిగాను ఈ వాడు సైనికులకు శిక్షణ యిస్తున్నారు.

సైన్యములోకి కొత్తగా తీసుకున్న వారికి వ్యాయామశిక్షణ. ఆయుధాల వాడకం, మొదలయిన వాటిలో శిక్షణతోబాటు, సామాన్య విద్యలో కూడా శిక్షణయిస్తారు. సైనిక విద్యాదళం ఈ బాధ్యతలను నిర్వహిస్తున్నది.

మన సైనికులు దేశంలోని వివిధ పరిశ్రమల శాలూకు యంత్రాలను సులభముగా నడపగలరు- ప్రయివేటు రంగంలోనూ, పబ్లికు రంగంలోనూ, సైనికుడు బాగా ఉపయోగపడతాడు. సైనికోద్యోగులు అటుపాలక సంబంధమయిన ఉద్యోగాలనూ, ఇటు ఎగ్జిక్యూటివ్ పదవులనూ సమర్థవంతముగా నిర్వహించగలరు.

పారిశుద్ధ్యం, శుభ్రతల పట్ల సైనికుడు యెక్కువ శ్రద్ధ చూపుతాడు. గ్రామాలలో పారిశుద్ధ్యాలను పెంపొందించడానికి తోడ్పడతాడు. గ్రామాల స్వరూపాన్ని మార్చగలుగుతాడు- సమాజ వికాస కార్యక్రమం, జాతీయ విస్తరణ కార్యక్రమాల అమలుకు సైనికుడు సాయపడతాడు.

అన్నింటికంటే జాతీయ సమైక్యతా సాధనకృషిలో సైనికుడు యెక్కువగా తోడ్పడగలడు. సాయుధ దళాలలో, వివిధ తెగలకూ, వివిధ మతాలకూ చెందినవారు సోదరులవలె కలిసిమెలిసి వుంటారు. ఒకేచోట భుజిస్తారు. అందరూహిందీభాషమాట్లాడతారు.హిందీ భాషా వ్యాప్తికి సైన్యం ఒక ఉత్తమ సాధనం.

సైనికులు పొరుగువంటి వారు కాదన్న అపోహ తొలగిపోవాలి. గ్రామాభివృద్ధి, పారిశ్రామిక పురోభివృద్ధి,ఆహారాన్యత పెంపుదలలకు సైనికుడు తోడ్పడుతాడు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు సైనికుడు ఆదుకుంటాడు. మాతృదేశ రక్షణ సైనికుని ప్రధాన కర్తవ్యమయినా, భారతదేశ పురోభివృద్ధికికూడాఆయన తోడ్పడుతున్నాడు.

"పూర్వంమునిబృందంలో మృత్యువు బాధను తప్పించుకోలేక భారద్వాజ మహర్షి ఇంద్రలోకంలో ఇంద్రుని వశంపింపగా అశ్వినీ దేవతలు ఇంద్రునికి ఉపదేశించిన ఆయుర్వేదమును భారద్వాజమహర్షికి మరియు ధన్వంతరికి నువదేశింపగా ధన్వంతరి కాశీపట్టణమునందు దివోదాసనామముచే ఉద్భవించి సకలజనులను మృత్యువు నుండి కాపాడి అవతారం అంతమొందుచున్న సమయమున వారు ఇంద్రాది దేవతలలో యెంత ప్రభావమున్నదో ప్రతి ఓషధియందు కూడా అంతప్రభావము గలదు.

హిమాలయములలో నున్న ఓషధి శీతవీర్యంగలదనియు, వింధ్య పర్వతముపై గలవి ఉష్ణవీర్యంగలవనియు, ఓషధి యొక్క రస, గుణ, వీర్య, విపాక, శక్తి,విచిత్ర ప్రత్యయారబ్ధములన్నియు సవిస్తరముగా వివరించి ఆపైన పంచభూత తత్వ శరీరమును ధారణావస్థను, ధాతువృద్ధిని, ఆహారాదిగతులను, ఆయుష్య ప్రమాణమును, రోగనిదానమును, రోగాదిరోగనిదాన పూర్వరూప సంప్రాప్తిని వివరిస్తు రాజస, తామస, సత్వగుణములను, త్రిదోషనిదానమును ఔషధ సేవన కాలం, సేవన విధి గురించి ప్రసంగించి. అనుభవము మరియు శాస్త్రం సంపూర్ణంగాగలవారే వైద్యార్హులని" వక్కాణించి.

మహబూబునగరు జిల్లాలోవరదలభీభత్సం

హైదరాబాదు, అక్టో 18

మహబూబు నగరము జిల్లాలోని పలుప్రాంతాలు భారీవర్షాలు, వరదలకు గురిఅయినవి- కొల్లాపురం, వనపర్తి, గద్వాల, మరియు నాగర్ కర్నూలుతాలూకాలలోని పెక్కుగ్రామాలలో ఇండ్లుకూలడము, పంటలకు అపారనష్టము, మరియు మూగజీవులు పేద్యానికి పనికిరాకుండ పోవడము తటస్థించినది. కొన్ని పెద్ద చెర్వులు, తెగుటవల్ల కాళ్వరంగా పరిపంటకు దెబ్బతగిలినది.

మక్తల్ తాలూకాలోని కిష్టాసర్కిల్ గ్రామాలవారు తిండిలేక అల్లాడుచున్నారు. యీనెల 18వ తేదీన నాగర్‌కర్నూలు మార్గముగా కొన్నిగ్రామాలుచూచుకుంటూ రింగోటా గ్రామానికి వెళ్ళితిని. ఇచ్చట 160 ఇండ్లు వరద పాలయి నామరూపాలులేకుండాపోయినవి. 79ఇండ్లు కూలి దెబ్బతిన్నవి. చేయిమాది ప్రజలు నిరాశ్రయులయి యున్నారు- ఇప్పటికీ యీ గ్రామం వెళ్ళుటకు దార్లులేవు- సుమారు పదిలక్షలవరకు ఈ గ్రామంలో ఆస్తి, పంట నష్టమయినట్టు అంచనా వేయబడినది. వరదపాలయిన స్థలము మళ్ళీ గృహవసతికి పనికిరాకుండ పోయినది. యిక్కడి ప్రజలకు గ్రామ ప్రక్కన స్థలము యిప్పించి గృహవసతికి ప్రక్కనగల చింతపల్లి జిల్లాకునుంచి కలప సహాయము చేయవలసి వున్నది, కొల్లాపురం నుంచి ఈ గ్రామమునకు దారి బాగుచేయడము ప్రధానవిషయము. గ్రామాల వారు శ్రమదానముచే చెర్వుకు మట్టికట్టవేసుకొని నేద్యానికి నీరును అపుకొనుచున్నారు. వరదలకు గురిఅయినవిద్యార్థులకు పుస్తకాలు, బట్టలు సహాయము చేయవలసి వున్నది.

వరదబాధితుల సహాయమునకు నాగర్ కర్నూలులో క్యాంపు పెట్టి ప్రయత్నము చేయవలెనని స్థానిక సర్వోదయ కార్యకర్తలు నిర్ణయించుకున్నారు

భారీవర్షాలు,వరదలవల్ల ఇంతవరకు సహాయ కార్యక్రమాలు ప్రారంభము కాలేదు- త్వరలో యీ విషయము ప్రజలు, ప్రభుత్వ దృష్టికి రాగలదని ఆశించుచున్నాము

అమెరికా నుండి 54 డీజెల్ రైలింజన్లు ఇండియా కొనుగోలు

న్యూయార్కు, అక్టోబరు 18

ఇండియా అమెరికా నుంచి 1,24,00,000 డాలర్లు కిమ్మతుచేసే 54 డీజెల్ ఇంజన్లు కొంటున్నది. వీటిని పెన్సిల్వేనియా [న్యూయార్కు]లోని ఆల్కో ప్రాడక్ట్సు ఇన్‌కార్పొరేటెడ్ కంపెనీ తయారుచేసి ఇస్తుంది ఇందుకు ఏర్పాటు జరిగింది.

ఈ కంపెనీ అధ్యక్షుడు విలియం ఎఫ్. లూయిస్ త్వరలో ఈ ఇంజన్లను ఇండియాకుపంపటం ప్రారంభమవుతుందనీ, 1965 మొదటినాటికి ఈ 54 ఇంజన్లనూ పంపటం పూర్తి అవుతుందనీ చెప్పారు. డి ఎల్-560 అనే ఈ ఇంజన్లు హెచ్చుబరువు లాగటానికి ఉపయోగపడేవి. గూడ్సు బండ్లకు, ప్రధానమార్గాలలో నడిచే పెద్ద రైలు బండ్లకు ఇవి ఉపయోగపడతాయి. ఈ ఒక్కొక్క ఇంజను 2,60 గుర్రాలశక్తి గలది. అమెరికా తయారు చేసి ఎగుమతి చేసే రైలింజన్లన్నింటిలోకి పెద్దవి ఇవే.

వీటితో కలుపుకొని ఈ అమెరికన్ కంపెనీ ఇండియాకు 867 డీజెల్-విద్యుత్ రైలింజన్లు సరఫరా చేసినట్టవుతుంది. ఈ 54 ఇంజన్లు కొనటానికి కావలసిన డాలరు ధనం అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సహాయ సంస్థ (యు.ఎస్ ఏ.ఐ.డి.) నుంచి లభిస్తున్నదని శ్రీ లూయిస్ చెప్పారు.

ఇండియా ప్రభుత్వానికి ఈ అమెరికన్ కంపెనీతో ఒక పదేళ్ల ఒప్పందం కూడా ఉన్నది. దానిపరంగా ఈ ఆల్కో సంస్థ వారణాసిలో ఆల్కోఆవిరిరైలింజన్లూ డీజెల్ ఇంజన్లు తయారుచేసే ఫ్యాక్టరీకి సాంకేతిక సహాయం చేకూరుస్తున్నది.

దసరా శరన్నవరాత్ర ఉత్సవములు

సికింద్రాబాద్, అక్టోబర్ 18

సికింద్రాబాద్‌లోని రామలింగేశ్వరాలయములో సికింద్రాబాద్ ఆయుర్వేద సమితితరపునదసరాశరన్నవరాత్రోత్సవ సందర్భంలో వి.వి సుబ్బారావుగారు ఎం.ఎ. అధ్యక్షతన శ్రీప్రమోదలాల్ సికింద్రాబాద్ కాలేజి సంస్కృత శాస్త్రకర్ ఎం.ఏ. గారు దేవీమాహాత్మ్యమును గురించి హిందీలో ఉపన్యసించిరి. తత్పశ్చాత శ్రీ ఎం. వెంకటనరసింహాచార్యులుగారు ఓషధీవిజ్ఞానాన్నిగూర్చి తెలుగులో ఉపన్యసించిరి. తదుపరి అధ్యక్షులవారు దేవీ మాహాత్మ్యము మరియు ఓషధీవిజ్ఞానముగూర్చి వివరించిరి. కుమారి కె. ప్రమీలా అండ్ పార్టీ వారిచేకర్నాటక సంగీతకచేరి అతర్వాత కుమారి ఎన్. వి. రాజ్‌కుమారిపార్టీ వారిచే హిందుస్థానీ సంగీతకచేరి జరిగెను. ఆయుర్వేదసమితి కార్యదర్శి కె.యెస్. వెంకట్రామన్ వందన సమర్పణతో ఆనాటికార్యక్రమము ముగిసెను.

శ్రీ ఎం. వి. నరసింహాచార్యులు ఓషధీ విజ్ఞాన పుట్టు పూర్వోత్తరాలను కూలంకషంగా తెలియజేస్తూ యిలా ఇలాఅన్నారు:

"పూర్వంమునిబృందంలో మృత్యువు బాధను తప్పించుకోలేక భారద్వాజ మహర్షి ఇంద్రలోకంలో ఇంద్రుని వశంపింపగా అశ్వినీ దేవతలు ఇంద్రునికి ఉపదేశించిన ఆయుర్వేదమును భారద్వాజమహర్షికి మరియు ధన్వంతరికి నువదేశింపగా ధన్వంతరి కాశీపట్టణమునందు దివోదాసనామముచే ఉద్భవించి సకలజనులను మృత్యువు నుండి కాపాడి అవతారం అంతమొందుచున్న సమయమున వారు ఇంద్రాది దేవతలలో యెంత ప్రభావమున్నదో ప్రతి ఓషధియందు కూడా అంతప్రభావము గలదు.

హిమాలయములలో నున్న ఓషధి శీతవీర్యంగలదనియు, వింధ్య పర్వతముపై గలవి ఉష్ణవీర్యంగలవనియు, ఓషధి యొక్క రస, గుణ, వీర్య, విపాక, శక్తి,విచిత్ర ప్రత్యయారబ్ధములన్నియు సవిస్తరముగా వివరించి ఆపైన పంచభూత తత్వ శరీరమును ధారణావస్థను, ధాతువృద్ధిని, ఆహారాదిగతులను, ఆయుష్య ప్రమాణమును, రోగనిదానమును, రోగాదిరోగనిదాన పూర్వరూప సంప్రాప్తిని వివరిస్తు రాజస, తామస, సత్వగుణములను, త్రిదోషనిదానమును ఔషధ సేవన కాలం, సేవన విధి గురించి ప్రసంగించి. అనుభవము మరియు శాస్త్రం సంపూర్ణంగాగలవారే వైద్యార్హులని" వక్కాణించి.

నవంబర్‌లో బక్షీగులామ్ మహ్మద్ విడుదల

అవినీతి ఆరోపణల విచారణకు కమిషన్ నియామకం కూడా

న్యూఢిల్లీ, అక్టోబరు 18

భారత రక్షణ నిబంధనలక్రింద అరెస్టు చేయబడిన జమ్మూకాశ్మీరు మాజీ ప్రధాని బక్షీగులాంమహ్మద్ నవంబరు నెల మధ్యలోవిడుదలచేయబడుతారని తెలుస్తున్నది.

ఈతనిపైగల అవినీతి ఆరోపణల విచారణకు గూడా అదేసమయంలో ఒక కమిషన్ ఏర్పరచబడుతుంది. కాశ్మీరు ప్రధాని జి.ఎం.సాదిక్ భారత ప్రధాని లాల్ బహద్దుర్‌శాస్త్రి ఇతర కేంద్ర నాయకులతో చర్చలు జరిపిన అనంతరం ఇట్టినిర్ణయాలకు రావడమైనదని తలచబడుతున్నది. ప్రస్తుతం బక్షీపై చేయబడిన అవినీతి ఆరోపణలపై పోలీస్ దర్యాప్తు సాగుతున్నది. బక్షీని త్వరలోనే విడుదలచేసి అతనిపైగల ఆరోపణల టిబ్యూనల్ చే విచారింపచేయాలని కాశ్మీర్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

శరీర శాస్త్రములో నోబెల్ బహుమానం

అమెరికన్, జర్మన్ శాస్త్రవేత్తలకు

స్టాక్‌హోం, స్వీడన్, అక్టో 18

ఈ సంవత్సరం శరీర శాస్త్రంలో నోబెల్ బహుమానం ప్రముఖ అమెరికన్ శాస్త్రవేత్త డాక్టరు కానార్డ్ ఇ. బ్లాక్ కి, పశ్చిమ జర్మనీ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ ఫియోడార్ లినెన్‌కి ఇస్తున్నట్టు గురువారంనాడు ఇక్కడ ప్రకటించారు. జీవకణాలలో కొలెస్టరల్ ఎట్లా ఉత్పత్తి అయ్యేదీ తెలిపే పరిశోధనలు జరిపినందుకు వీరికి బహుమానం లభించింది.

1964 నోబెల్ బహుమానం లభించినవారిసంఖ్య దీనితోరెండు అయింది. అమెరికా నీగ్రో పౌరహక్కులఉద్యమ నాయకుడు డాక్టరు మార్టిన్ లూథర్ కింగ్‌కి ఈ యేటి నోబెల్ శాంతిబహుమానమువచ్చిన సంగతి తెలిసినదే.ఆయన పేరు ఇంధవారం ప్రకటించబడింది.

డాక్టరు బ్లాక్ హార్వర్డు విశ్వవిద్యాలయములో జీవరసాయనశాస్త్ర ఆచార్యులుగా ఉన్నారు. ఈయన కొలంబియా (న్యూయార్కు), షికాగో, హార్వర్డు విశ్వవిద్యాలయాలలో, శరీరంలో కొలెస్టరల్ ఎట్లా ఏర్పడేది తెలుసుకొనే ప్రయోగాలు చేశారు. ఈయన వయసు 52 సంవత్సరాలు-

డాక్టరు లినెన్ వయసు 50 సంవత్సరాలు. ఈయన మ్యూనిక్ (జర్మనీ)లో మాక్సుప్లాంక్ ఇన్‌స్టిట్యూటులో సెల్ కెమిస్ట్రీ ప్రొఫెసరుగా ఉన్నారు. ఈయన కూడా సొంతగా కొలెస్టరల్ గురించి ప్రయోగాలు చేశారు.

కొలెస్టరల్ కొన్ని ఆహారాలలో ఉంటుంది. కొన్ని సందర్భాలలో శరీరములో పుడుతుంటుంది. రక్తం గడ్డకట్టే వ్యాధికి ఇది కారణమని చాలా కాలముగా అనుమానిస్తున్నారు. ఇది ఎక్కువగాఉంటే గుండెపోటు వ్యాధి వస్తుంది

శరీర శాస్త్ర నోబెల్ బహుమానాన్ని వీరిద్దరూ పంచుకొంటారు. దీనితోపాటే 2,78,00 క్రోన్లు (స్వీడిష్ ద్రవ్యం) ఇద్దరికీ సమంగా పంచుతారు.

డిసె